# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
28-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 155

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కొండా దంపతులను బిజెపి తట్టుకోగలదా?!

కాంగ్రెస్ వేటు వేస్తే కమలం పార్టీలోకి

చివరికి మిగిలింది ఆ పార్టీనే

కానీ ఆ దంపతుల దూకుడుకు తట్టుకోవడం కష్టం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో కొండా ఫ్యామిలీ వివాదం కొలిక్కి రావడం లేదు. కాంగ్రెస్ నుండి ఎటువంటి సంకేతాలు రావడం లేదు. కాంగ్రెస్ చర్యలు తీసుకుంటేనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కొండా ఫ్యామిలీ భావిస్తోంది. ఇంత జరిగాక పార్టీలో కొనసాగడం కంటే బయటకు వెళ్ళిపోవడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

3లో



## కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా?

అసెంబ్లీలో ఆయన ప్రవర్తన పై ఎథిక్స్ కమిటీ విచారణ రేపు

మార్చిలో జరిగిన సమావేశాల్లో సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత ప్రవర్తన

గత కొంతకాలంగా సైలెంట్‌గా ఉంటున్న పాడి కౌశిక్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న

## కెసిఆర్‌కు హరీష్ రావు నమ్మకద్రోహం!

ఆయన ఆరోగ్యం క్షీణించాలని క్షుద్ర పూజలు

పార్టీని చేజిక్కించుకునేందుకు ప్రయత్నం

కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు

కల్వకుంట్ల కవిత మళ్లీ దూకుడు పెంచారు. గత కొంతకాలంగా సైలెంట్ గా ఉన్న ఆమె మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ఇప్పుడు హరీష్ రావు పై ఆమె విరుచుకుపడుతున్నారు. ఆయనపై ఉన్న కోపాన్ని బయటపెడుతున్నారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో మీడియా సమావేశం పెట్టి గులాబీ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై విశ్లేషించారు.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఆ పార్టీలో జరుగుతున్న ప్రతి వ్యతిరేక పరిణామానికి హరీష్ రావు కారణమంటూ ఆరోపణలు చేశారు. ఆయన క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు కూడా చేశారు కవిత. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునేందుకు ఆయన గుంట నక్కలా కుట్రలు పన్నుతున్నారని కూడా ఆరోపించారు. కెసిఆర్ కె వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు కవిత.

- మిగతా 2వ పేజీలో



## నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు

విషాదంలో 175కు పెరిగిన మృతుల సంఖ్య

సహాయక చర్యలకు అనుమతి కోరిన జగ్గీవాసుదేవ్

ఖాట్మండ్: నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ దూకుడు సరే.. సమన్వయం ఏది?!



అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తున్న వెంటాడుతున్న అంతర్గత పరిణామాలు

స్పష్టంగా పొలిటికల్ మేనేజ్మెంట్ కొరత

వైయస్సార్ వెనుక అప్పట్లో కెవిపి

ఇప్పుడు స్పష్టంగా ఆ లోటు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. సీఎం పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి చుట్టూ ఇప్పటికీ వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. అంతర్గత సంక్షోభాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా తీవ్ర రాజకీయ పరిస్థితుల నడుమ విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చారు సీఎం రేవంత్.

- మిగతా 2వ పేజీలో

## విశాఖ మేయర్‌గా గంటా రవితేజ!

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడికి ఛాన్స్

గట్టి అభ్యర్థి అవుతారని కూటమిలో అభిప్రాయం

త్వరలో పేరు ప్రకటించే అవకాశం



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో అంతటా స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు జరగనుండడంతో పట్టణాల్లో ఆశావహులు ఎవరికి వారే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే రాష్ట్రంలోనే అతిపెద్ద పట్టణ స్థానిక సంస్థ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్. ఇక్కడ మేయర్ పదవి మంత్రి పదవి తో సమానం. క్యాబినెట్ ప్రోటోకాల్ ఉంటుంది. ఏడాదికి ఐదు వేల నుంచి 6 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఉంటుంది. అందుకే ఇక్కడ పదవి కోసం ఎక్కువమంది ప్రయత్నిస్తుంటారు. ప్రస్తుతం మూడు పార్టీల కూటమి ఉండడంతో..

- మిగతా 2వ పేజీలో

## మైనింగ్ ఎజి జయరాజు ఇళ్లపై ఎసిబి దాడులు

భారీగా నగదు, నగలు స్వాధీనం

హైదరాబాద్: భాగ్యనగరంలో మరోసారి ఏసీబీ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై జయశంకర్ భూపాలపల్లి

- మిగతా 2వ పేజీలో

## రోడ్డెక్కిన విద్యార్థులు!

తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు

పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనమే కారణం

బిఆర్ఎస్, బిజెపి మద్దతుతో భారీ ఉద్యమం



2లో

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

ఏడుగురు మృతి...కొందరికి తీవ్ర గాయాలు

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రులు

తోణ సహాయక చర్యలకు అధికారులకు ఆదేశాలు

పల్నాడు: పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం






# రేవంత్ దూకుడు సరే.. సమన్వయం ఏది?!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. సీఎం పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి చుట్టూ ఇప్పటికీ వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. అంతర్గత సంక్షోభాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా తీవ్ర రాజకీయ పరిస్థితుల నడుమ విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చారు సీఎం రేవంత్. ఆయన విమానాశ్రయంలో దిగినప్పుడు కేవలం ఒకే ఒక్క జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే తప్ప.. ఇతర ముఖ్య నేతలు రాలేదు. అలాగే ఉదయం 10 గంటలకు పిలిచిన ఎమ్మెల్యేల అత్యవసర సమావేశానికి మెజారిటీ ప్రజా ప్రతినిధులు హాజరు కాలేదు. ఇది పార్టీలో అంతర్గత లోపాన్ని బహిర్గతం చేస్తోంది. సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కు కూడా మంత్రులు సకాలంలో హాజరు కాలేదు. క్షేత్రస్థాయిలో ఇది రేవంత్ కమాండింగ్ కు ఒక ప్రశ్న. క్రమేపి ఆయన పట్టు తప్పుతోంది అని అర్థం అవుతోంది. ప్రస్తుతం రాజకీయ సమీకరణలు, పార్టీలో ఉన్న సంఖ్యా బలం ప్రకారం కనీసం 50 నుంచి 60 మంది ఎమ్మెల్యేలు, మంత్రుల బలప్రదర్శన సహజంగా కనిపించాలి. అటువంటిదేమీ లేకపోవడం ఇప్పుడు తెలంగాణలో ప్రధాన లోపం.



ప్రతి పరిణామం వెనుక కేవీపీ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు రాజశేఖర్ రెడ్డి. అప్పట్లో ఆయన మాటకు తిరుగుండేది కాదు. తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించేవారు. అసంతృప్తి ఎంత ఉన్నా వైయస్సార్ కనుసన్నల్లో ఉండేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు పరుగులు తీసేవారు. కానీ నేడు రేవంత్ రెడ్డి విషయంలో అంతటి రాజకీయ భయం, క్రమశిక్షణ కనిపించడం లేదు. ప్రెస్మీట్లో ను కేవలం కొద్ది మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కనిపించడం వల్ల వారే రేవంత్ వర్గీయులని.. మిగతావారు వ్యతిరేకులనే ప్రచారం ప్రజల్లోకి వెళ్తోంది.

**రేవంత్ గుర్తించాలి..**

ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో పరిస్థితులు చూస్తుంటే.. రేవంత్ రెడ్డికి పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలను నడిపించే ఒక సమర్థవంతమైన పొలిటికల్ మేనేజర్ అవసరం. గతంలో వైయస్సార్ కు కెవిపి రామచంద్రరావు లాంటి వ్యూహకర్త తెరవెనుక ఉండి అసంతృప్తులను బుజ్జగించడం, మంత్రులతో పాటు ఎమ్మెల్యేలను సమన్వయం చేయడం, హాయ్ కమాండ్ కు సీఎం బలాన్ని ప్రదర్శించడం వంటి పనులు పకడ్బందీగా జరిగే. రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం అది జరగడం లేదు. ఆయన దూకుడుగా ఉంటున్నారు. కానీ పార్టీలో విభిన్న వర్గాలను ఏకతాటిపైకి తెచ్చే బలమైన అంతర్గత సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలతో నిరంతర సంప్రదింపులు జరుపుతూ.. ప్రతి ఒక్కరిని కలుపుకుపోయే అంతర్గత వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం రేవంత్ రెడ్డికి చాలా ఉంది. ఇక తేల్చుకోవాల్సింది ఆయనే.

# మైనింగ్ ఎజి జయరాజు ఇళ్లపై ఎసిబి దాడులు

జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం తెల్లవారుజాము నుంచే సోదాలు మొదలయ్యాయి. భూపాలపల్లితో పాటు హైదరాబాద్, సూర్యాపేట, తాండూరు ప్రాంతాల్లోని 8 చోట్ల అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయి. సోదాల్లో జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదు, బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బోడుప్పల్లో జీ ప్లస్ వన్ బిల్డింగ్, ల్యాండ్ డాక్యుమెంట్లను గుర్తించి.. పరిశీలిస్తున్నారు. బ్యాంకులో రూ.60 లక్షల నగదు ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే రెండు కార్లు, రెండు బైక్లు, జనగామలో ఐదు ఎకరాల భూమి ఏసీబీ అధికారుల తనిఖీల్లో బయటపడింది. సోదాలపై ఏబీసీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్ మాట్లాడుతూ.. భూగర్భ జల గనుల శాఖ ఏడీ జయరాజు నివాసంలో పాటు మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఉదయం నుంచి జరుగుతున్న సోదాల్లో నలభై తులాల బంగారాన్ని గుర్తించామన్నారు. జయరాజ్ ఇంట్లో లక్షన్నర నగదుతో పాటు ఆయన బ్యాంకు ఖాతాలో నగదును కూడా గుర్తించామని చెప్పారు. జనగామలో జయరాజుకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని.. ఆయనపై ఏసీబీకి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. హైదరాబాద్లోనే నాలుగు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయని సాయి మనోహర్ తెలిపారు. తాండూరు, వరంగల్లోని జయరాజ్ సన్నిహితులు, బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు జరుగుతున్నాయని అన్నారు. బోడుప్పల్లో జీ ప్లస్ వన్ బిల్డింగ్తో పాటు రెండు కార్లు, రెండు బైక్లను కూడా గుర్తించామన్నారు. సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతాయని.. సోదాల అనంతరం ఆయన అక్రమాస్తులపై క్లారిటీ వస్తుందని వెల్లడించారు. జయరాజ్ ఇటీవలే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతు న్న కొందరితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గతంలో అనేకసార్లు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టరా..? అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్కు తరలించారు. మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు. కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురి చేసింది. ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని లోకేశ్ పేర్కొన్నారు. చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంరతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా అదనపు ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు వేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం సహా అన్ని కోణాల్లో విచారణ చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

# నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు

సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు. ఈ విషాదంలో మృతుల సంఖ్య 175కు పెరిగింది.నేపాల్ లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం.. ఈ ఆకస్మిక వరదల కారణంగా 826 మంది ఆచూకీ గల్లంతయ్యింది. వారిలో 85 మంది భద్రతా సిబ్బంది కాగా.. 162 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 579 పర్యాటకులు ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ భారీ విపత్తు తీవ్రతను అంచనా వేస్తున్నాం అని ఖనాల్ పేర్కొన్నారు. అటు టిబెట్ వైపు 588 మంది గల్లంతయ్యారు. వారిలో 260 మంది విదేశీయులే. హిమాలయాల్లో కరిగిన మంచు జలవనరుల్లో నీటి మట్టాలను పెంచుతుందని, ఇప్పుడు మనందరం చూసింది అదేనని నేపాల్ మంత్రి అన్నారు. ఈ వరద మరింత దిగువకు ప్రవహించి ఉంటే.. భారత రాష్ట్రాలపైనా ప్రభావం పడేదని తెలిపారు. గతంలోనూ ఇలా జరిగిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. భారత్, చైనా, నేపాల్, భూటాన్ పర్యావరణపరంగా అనుసంధానమై ఉన్నాయని, ఈ దేశాలు తమ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు సంభవించిన వరద గురించి చైనాకు ముందే తెలిసినా నేపాల్ను అప్రమత్తం చేయలేదని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి స్పందన వచ్చింది.

# కెసిఆర్‌కు హరీష్ రావు నమ్మకద్రోహం!

(మొదటి పేజీ తరువాయి)



**అంతర్గత విషయాలు వెల్లడి..**

గులాబీ పార్టీ అంతర్గత విషయాలను సైతం కవిత బయట పెట్టడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఇటీవల మెదక్ జిల్లా ఎమ్మెల్యేలతో హరీష్ రావు రహస్య సమావేశాలు నిర్వహించారని.. అందులో పాల్గొన్న ఒక ఎమ్మెల్యే ని స్వయంగా తనకు ఈ విషయాన్ని వెల్లడించారని కవిత తెలిపారు. బిజెపితో పాటు ఆర్ఎస్ఎస్ పెద్దలతో హరీష్ కు లోపాయికారి సంబంధాలు ఉన్నాయని.. కెసిఆర్ ఆరోగ్యం క్షమించాలని ఆయన క్షుద్ర పూజలు కూడా చేయిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు గుప్పించారు. హరీష్ రావు పచ్చి బీసీ వ్యతిరేకి అని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకున్న వ్యక్తిని పార్టీలో చేర్చుకొని మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇచ్చారని కవిత మండిపడ్డారు. గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలోనే ఆంధ్ర వ్యాపార సంస్థలతో కలిసి వేలకోట్ల రూపాయల పాల వ్యాపారాలు సాగించారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో బిఆర్ఎస్ పూర్తిగా రాజీ పడిందని.. లండన్ వేదికగా చేసుకున్న అగ్రిమెంట్లు.. లాలూచీ ఒప్పందాల వల్లే ప్రభుత్వం పై ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలమవుతోందని ధ్వజమెత్తారు.

**తీవ్ర ఫ్రస్టేషన్ తో..**

గత కొంతకాలంగా గులాబీ పార్టీపై టార్గెట్ చేసుకున్న కవిత ఈరోజు ప్రధానంగా దానికి కారణం హరీష్ రావు అన్న ఫ్రస్టేషన్ను బయటపెట్టారు. పార్టీతో పాటు కుటుంబంలో చోటు చేసుకున్న పరిణామాలకు హరీష్ రావు కారణమని ఆరోపిస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉందని అర్థం అవుతోంది. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. సోదరుడు కేటీఆర్ పై ఆరోపణలను తప్పించి.. ఇప్పుడు హరీష్ రావు పై పడటం వెనుక గట్టి కారణం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు బిజెపితో జత కట్టారని ఆరోపిస్తున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్తో చేతులు కలిపారని చెబుతున్నారు. తద్వారా గులాబీ పార్టీలో గందరగోళానికి తెరతీ–యాలన్నది కవిత వ్యూహంగా కనిపిస్తోంది. గులాబీ పార్టీ నేతలకు ప్రత్యామ్నాయంగా తన తెలంగాణ రక్షణ సేనను నిలబెట్టాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. చూడాలి చివరికి ఏం జరుగుతుందో..

# రోడ్డెక్కిన విద్యార్థులు!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి లోకం రోడ్డు ఎక్కింది. తెలంగాణలోని పాలిటెక్నిక్ కాలేజీలను కొత్తగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కి సంబంధించిన శక్తి శాఖ పరిధిలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడంపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అందుకుగాను తీసుకొచ్చిన జీవో 97పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి వీధుల్లోకి వస్తున్నారు. ఈ ప్రతిపాదిత విలీనం వల్ల దశాబ్దాలుగా నడుస్తున్న సాంకేతిక విద్యావ్యవస్థ దెబ్బతింటుందని ఆరోపిస్తున్నారు. డిప్లమో పూర్తి చేసిన విద్యార్థులకు లభించే ప్రయోజనాలు నిలిచిపోతాయని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక విధంగా రేవంత్ సర్కార్ కు ఇవి హెచ్చరికలు లాంటివి.

**జీవో 97ను రద్దు చేయాలని..**

ఈ విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్న విద్యార్థులు జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాలిటెక్నిక్ కోర్సులను స్కిల్ యూనివర్సిటీ కిందకు తీసుకువస్తే ఈసీఈటీ ద్వారా ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా చేరే లెటర్ ఎంట్రీ అవకాశాన్ని కోల్పోతామన్నది విద్యార్థుల ఆందోళన. కేవలం వృత్తి నైపుణ్య శిక్షణ కే పరిమితం చేస్తే.. తమ ఉన్నత విద్య కలలు చెదిరిపోతాయని.. పాలిటెక్నిక్ విద్యా మండలి స్వయంప్రతితో పాటు ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు కూడా ప్రమాదంలో పడతాయని విద్యార్థులు ఆందోళనతో ఉన్నారు. అయితే ఈ విషయంలో వారి అనుమానాలను, సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉంది.

**మంత్రులను అడ్డుకుంటామని..**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు చేపడుతున్న ఆందోళనలకు భారతీయ జనతా పార్టీతో పాటు భారత రాష్ట్ర సమితి మద్దతుగా నిలిచాయి. ఆ రెండు పార్టీల అనుబంధ సంఘాలు ధర్నాలతో పాటు ర్యాలీలు చేపట్టాయి. రేవంత్ సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో బంతిలా ఆడుకుంటుందని.. కార్పొరేట్ రంగానికి లబ్ధి చేకూర్చేందుకే పాలిటెక్నిక్ వ్యవస్థను ఉనికి లేకుండా చేస్తున్నారని ఆ రెండు పార్టీలు ఆరోపణలు చేస్తున్నాయి. ప్రభుత్వ అనాలలోచిత నిర్ణయాలకు నిరసనగా మంత్రుల కాన్వాయ్ లను సైతం అడ్డుకుంటామని హెచ్చరిస్తుండడం ఆందోళనకు గురి చేసే విషయం. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించింది. పాలిటెక్నిక్ విద్యార్థులకు బిటెక్ లో చేరే లిటరల్ ఎంట్రీ విధానం కొనసాగుతుందని.. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకే ఈ సమగ్రమైన మార్పులు చేస్తున్నామని ప్రకటించింది. కానీ విద్యార్థి లోకం ఎక్కడ వెనక్కి తగ్గడం లేదు. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..

# విశాఖ మేయర్‌గా గంటా రవితేజ!

మూడు పార్టీల నుంచి ఆశావహులు ఎక్కువమంది ఉన్నారు. అయితే ఈసారి ప్రత్యక్ష ఎన్నిక కావడంతో ఆర్థిక, అంగ బలం ఉన్నవారే మేయర్ కాగలరు. అయితే ప్రధానంగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడు.. గంటా రవితేజ పేరు మేయర్ పదవికి వినిపిస్తోంది.

**రెండు జిల్లాల పరిధిలో..**

విశాఖ తో పాటు అనకాపల్లి జిల్లాల్లో సైతం విస్తరించి ఉంది గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్. దాదాపు 150 డివిజన్లను విస్తరించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. అంటే ఓ 15 నియోజకవర్గాల వరకు గ్రేటర్ పరిధి ఉంటుంది. అందుకే ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని కూటమి భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ అయితే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతం రవితేజ భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం లో అధికారిక బాధ్యతలు చూస్తున్నారు.. అక్కడ ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో రవితేజను బరిలో దించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే అంతకుముందే మేయర్ పదవి అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయంతో సీనియర్ నేత గంటా ఉన్నట్లు తెలుస్తోంది.

**మంత్రి పదవి ఆశించినా..**

వాస్తవానికి ఈసారి మంత్రి పదవి ఆశించారు గంటా శ్రీనివాసరావు. కానీ వివిధ సమీకరణలో దక్కలేదు. అయినా సరే ఎక్కడ వెనక్కి తగ్గడం లేదు. అసంతృప్తి స్వరం వినిపించడం లేదు. 1999 నుంచి గెలుస్తూ వస్తున్నారు శ్రీనివాసరావు. అయితే ఎక్కువగా తెలుగుదేశం పార్టీ నుంచి పదవులు అలంకరించారు. తన రాజకీయ వారసుడిగా రవితేజను రంగంలోకి దించాలని చూస్తున్నారు. పైగా లోకేష్ తో రవితేజకు మంచి సంబంధాలు ఉన్నాయి. మేయర్గా రవితేజ అయితే తట్టుకొని నిలబడగలరు అనేది పార్టీలో కూడా మెజారిటీ అభిప్రాయం. అందుకే అందరూ రవితేజ వైపు మొగ్గు చూపుతున్నారు. చివరకు కూటమి నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది చూడాలి.

# కొండా దంపతులను బిజెపి తట్టుకోగలదా?!

(మొదటి పేజీ తరువాయి)

అయితే తమంతట తాముగా కాకుండా.. పార్టీ ఆదేశిస్తేనే బయటకు వెళ్లిపోవాలని చూస్తున్నట్లు సమాచారం. అప్పుడే సెంటిమెంట్ పరంగా కొంత అవకాశం దక్కుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దాదాపు అన్ని పార్టీలను చూశారు కొండా కుటుంబ సభ్యులు. చివరకు మిగిలింది భారతీయ జనతా పార్టీ మాత్రమే.

**కచ్చితంగా ఇమడలేదు...**

అయితే బిజెపిలో కొండా ఫ్యామిలీ ఇమడగలదా? అనేది ఇప్పుడు ప్రశ్న. ప్రస్తుతం బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లా పై దృష్టి పెట్టింది. అక్కడ జిల్లా రాజకీయాల్లో బలమైన మున్నూరు కాపు, పద్మశాలి సామాజిక వర్గాల కు చెందిన బీసీ నాయకత్వం కోసం అన్వేషిస్తుంది. కేవలం మున్నూరు కాపు కార్డు మాత్రమే కాకుండా పక్కా మాస్ ఫాలోయింగ్ ఉన్న ఫైర్ బ్రాండ్ బీసీ మహిళగా కొండా సురేఖను చేర్చుకునేందుకు ఖచ్చితంగా ఆసక్తి



చూపుతుంది. పైగా కొండా దంపతులకు ఉన్న ఆర్థిక బలం, క్యాడర్ కచ్చితంగా ప్లస్ అవుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కానీ కొండా ఫ్యామిలీ దూకుడుకు బిజెపి తట్టుకోగలదా అనేది ఇప్పుడు ప్రశ్న.

**క్రమశిక్షణ ఎక్కువ..**

కాంగ్రెస్ పార్టీతో పోలిస్తే బిజెపి కొంత క్రమశిక్షణ గల పార్టీ. ఏది పడితే అది మాట్లాడడం అక్కడ కష్టం. కొండా ఫ్యామిలీ చూస్తే చాలా దూకుడుగా ఉంటుంది. నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంది. అంతర్గత ప్రజాస్వామ్యంతో పాటు ప్రశ్నించే తత్వం అధికం. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని విభేదించి బయటకు వచ్చేసారు. కెసిఆర్ వద్దకు చేరి మంత్రి పదవి కూడా చేపట్టారు. అక్కడ కూడా గులాబీ బాస్ తో గొడవలు పెట్టుకున్నారు. ఇప్పుడు రేవంత్ తో పాటే కాంగ్రెస్ లోకి వచ్చి పదవి అనుభవించారు కానీ ఇక్కడికి కూడా తమ ప్రతాపాన్ని చూపించారు. తాత్కాలికంగా ఇప్పుడు బిజెపి ఆశ్రయం పొందవచ్చు కానీ అక్కడ కూడా కొండా దంపతులకు ఏ మాత్రం సేఫ్ కాదు. ఆ పార్టీకి ఈ దంపతులతో కూడా సేఫ్ కాదు. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## హన్మకొండలో బిఆర్ఎస్ ధర్న

### హరీష్ రావు అరెస్టతో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు

వరంగల్: బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళు తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.



# కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా?

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలు రచ్చకు ఎక్కుతున్నాయి. ఈ క్రమంలో మరో ఆసక్తికర పరిణామం జరగనుంది. ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ సమావేశం కానుంది. ముఖ్యంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు గతంలో వ్యవహరించిన తీరుపై ఎథిక్స్ కమిటీ విచారణ జరపనుంది. ముఖ్యంగా గత అసెంబ్లీ సమావేశాల్లో సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల గులాబీ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఎథిక్స్ కమిటీ విచారణ చేపట్టనుంది. దీంతో కౌశిక్ రెడ్డి భవిష్యత్ పై కొత్త చర్చ ప్రారంభం అయ్యింది. ఆయనపై కఠిన చర్యలకు సిఫార్సు చేస్తే రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్టే. అయితే గులాబీ పార్టీ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహంగా ఉంది. తమ ఎమ్మెల్యేల పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పాత విషయాలను తోడుతున్నారని ఆరోపిస్తోంది.

**వివాదాస్పద ముద్ర..**

తెలంగాణ రాజకీయాల్లో వివాదాస్పద వ్యాఖ్యలు, ఆందోళనలతో నిరంతరం వార్తల్లో నిలిచే గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి ఒకరు. గతంలో మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లక్ష్యంగా కౌశిక్ రెడ్డి కొన్ని రకాల వ్యాఖ్యలు చేశారు. క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడ్డారు. దీనిపై కాంగ్రెస్ వర్గాలు ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా చేసుకుని ఎథిక్స్ కమిటీ చర్యలకు సిద్ధమయ్యింది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ఎథిక్స్ కమిటీ కౌశిక్ రెడ్డి నైతిక ప్రవర్తన పునసమీక్షించేందుకు ఈనెల 29న ప్రత్యేకంగా సమావేశం కానుంది. సభలో చోటు చేసుకున్న దృశ్యాలు, రికార్డులు, సభ్యుల ఫిర్యాదును పరిశీలించిన అనంతరం కౌశిక్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కమిటీ ఒక నివేదికను తయారుచేసి స్పీకర్కు సమర్పించనుంది.

**గత కొంతకాలంగా మౌనం..**

గత కొంతకాలంగా పాడి కౌశిక్ రెడ్డి సైలెంట్ గా ఉంటున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ తన శైలిని మార్చుకున్న సూచనలు పంపించారు. అసెంబ్లీ రికార్డుల్లో నమోదైన ఘటనలు మాత్రం ఆయనకు ఊరట ఇవ్వడం లేదు. ఒక బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధి అన్న విషయాన్ని మరిచి సభా మర్యాదలు ఉల్లంఘించారనే ఆరోపణలు రుజువైతే.. ఎథిక్స్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఆయనపై సస్పెన్షన్ వేటుతో పాటు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉంది.. రాబోయే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో ఈ నిర్ణయం పట్ల తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది...!

### రైతుల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుంది..!

### 22Aతో రైతులకు శాపం --- వెంటనే రద్దు చేయాలి బీజేపీ నేతల డిమాండ్...

### రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం --- బీజేపీ హెచ్చరిక

### బి ఆర్ ఎస్,కాంగ్రెస్ రెండూ రైతులను మోసం చేశాయి - బీజేపీ ఆగ్రహం

### రంగారెడ్డి కలెక్టరేట్ ముందు బీజేపీ ధర్నా - రైతులకు న్యాయం చేయాలని డిమాండ్

### రంగారెడ్డి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** రంగారెడ్డి జిల్లా: జి ఓ నంబర్ 22ఎ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ జి ఓ ను వెంటనే రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు నిరసన తెలిపి,జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి రూరల్, అర్బన్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.రైతుల భూములపై ఆంక్షలు

22, ఎ.జి ఓ వల్ల రైతుల భూములు ప్రొహిబిషన్ నిషేధిత జాబితాలో చేరాయని, దీనివల్ల రైతులు తమ భూములను అమ్ముకోలేక, తనఖా పెట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత దీ=ూ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వం రెండూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కబ్జాదారులకు ఎన్ ఓ సి లు, రైతులకు నిర్లక్ష్యం నిషేధిత భూములు, వక్ఫ్ భూముల పేరుతో అసలైన రైతులు ఇబ్బంది పడుతుండగా, భూ కబ్జాదారులు మాత్రం అక్రమంగా భూములు స్వాధీనం చేసుకుని ఎన్ ఓ సి లు పొందుతున్నారని ఆరోపించారు. నిజమైన రైతులకు ఎన్ ఓ సి లు ఇవ్వని పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

**ఉద్యమానికి సిద్ధం**

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. అధికారులు సమస్యలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్లా వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకుడు కొప్పు భాషా, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రావిర్యాల జెడ్ పి ఎచ్ ఎస్ లో ఆకతాయిల అరాచకం

### లక్షల విలువైన డిజిటల్ మానిటర్ ధ్వంసం...!

### సెక్యూరిటీ లేకపోవడంతో పాఠశాలలో విధ్వంసం --- డిజిటల్ బోర్డును పగలగొట్టిన దుండగులు

### విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డు ధ్వంసం - -- గ్రామస్థుల ఆగ్రహం




**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని ఆకతాయిలు బీభత్సం సృష్టించారు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ మానిటర్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు.ఎలా జరిగింది... బుధవారం అర్ధరాత్రి స్కూల్ ఆవరణలోకి చొరబడిన కొందరు ఆకతాయిలు మద్యం సేవించి, తాళ్లతో డిజిటల్ బోర్డుపై దాడి చేశారు. గురువారం ఉదయం పాఠశాల తెరిచేసరికి మానిటర్ పూర్తిగా పగిలిపోయి ముక్కలు ముక్కలుగా ఉండటం చూసి ఉపాధ్యాయులు షాక్‌కు గురయ్యారు. వెంటనే ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**సెక్యూరిటీ లేమే కారణం**

పాఠశాలలో రాత్రి కాపలాదారు లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమని ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ రాత్రి వేళ కొందరు ఆకతాయిలు స్కూల్ గ్రౌండ్‌లోకి వచ్చి మద్యం తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, పాఠశాల ఆస్తిని ధ్వంసం చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామస్థుల డిమాండ్లు

1. ప్రభుత్వ పాఠశాలకు వెంటనే శాశ్వత సెక్యూరిటీ గార్డును నియమించాలి
2. రాత్రివేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలి.
3. 3 పాఠశాల ఆస్తిని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి.పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందించిన విలువైన డిజిటల్ పరికరాలను ఇలా నాశనం చేయడం దారుణమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



## జిందాల్ వర్సిటీలో లెక్చర్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఆహ్వానం అందింది. విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్' ఇవ్వాలని యూనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడమిని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లోనూ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశేష గుర్తింపు సాధించింది. గతంలో రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, భారత ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సహా పలువురు ప్రముఖులు జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి.ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు.

టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగ్ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగ్ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషి, త్రిశూలి

# మంచుకొండల్లో మహా విలయం



ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా

తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.



## ఇరుముడి సినిమాలో ఉపాధ్యాయురాలి పాత్రపై టిఎస్ఎస్ఓ తీవ్ర ఖండన

గండిపేట(క్రైమ్ మిర్రర్): ఇరుముడి సినిమాలో ఉపాధ్యాయురాలి పాత్రను చిత్రీకరించిన తీరుపై తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు వంటి సున్నితమైన సామాజిక వర్గాలను చిత్రీకరించే విషయంలో సినీ నిర్మాతలు మరింత సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఆయన కోరారు. సినిమా సమాజంపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమమని, సామాజిక సమస్యలను కళాత్మకంగా ప్రతిబింబించే స్వేచ్ఛ చిత్ర నిర్మాతలకు ఉన్నప్పటికీ, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయుల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాల్లో బాధ్యత అవసరమని లక్ష్మీ నివాస్ పేర్కొన్నారు. ఇరుముడి సినిమాలో ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థినిని ఒక ప్రజాప్రతినిధి వద్దకు అనైతిక కార్యకలాపాల కోసం పంపిస్తున్నట్లుగా చూపించిన సన్నివేశం ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని, విద్యార్థుల భద్రతకు సంబంధించిన విలువలను ప్రతికూలంగా ప్రభావితం చేసే విధంగా ఉందని టిఎస్ఎస్ఓ అభిప్రాయపడింది. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా, నైతిక విలువలను పెంపొందించే వ్యక్తిగా ఉంటారని ఆయన అన్నారు. ఒక వ్యక్తి తప్పిదాన్ని మొత్తం ఉపాధ్యాయ సమాజానికి ప్రతిరూపంగా చూపించే విధమైన చిత్రీకరణలు సమాజంలో అపోహలకు దారితీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినుల గౌరవం, మహిళల ఆత్మగౌరవం, విద్యా వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం వంటి అంశాలను వినోదం పేరుతో తేలికగా తీసుకోరాదని టిఎస్ఎస్ఓ స్పష్టం చేసింది. సృజనాత్మక స్వేచ్ఛతో పాటు సామాజిక బాధ్యత కూడా సమానంగా ఉండాలని పేర్కొంది. ఈ అంశాన్ని చిత్ర బృందం పునఃపరిశీలించి, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవించే విధంగా తగిన స్పందన ఇవ్వాలని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు. "విద్యార్థుల గౌరవం -- మహిళల గౌరవం -- ఉపాధ్యాయ వృత్తి గౌరవం మనందరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## అగ్రి వర్సిటీలో ప్రారంభమైన అగ్రి బిఎస్సీ కోర్సుల కౌన్సిలింగ్: తొలిరోజు 213 సీట్ల భర్తీ




గండిపేట్, (క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను బిఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బిటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల రెగ్యులర్ సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ ప్రారంభమైంది. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో శనివారం వరకు ఈ తొలి విడత కౌన్సిలింగ్ జరగనుంది. ఇన్చార్జి రిజిస్ట్రార్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ వేణుగోపాల్ రెడ్డి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఝాన్సీ రాణిలు ఈ కౌన్సిలింగ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. రాజేంద్రనగర్ కళాశాలలో సీట్లు పొందిన కొత్తపల్లి రోష్ని, పూల పూజ, ఎం. ఏ. హాథీలకు మొదటి మూడు సీట్ల కేటాయింపు పత్రాలను అధికారులు అందజేశారు. కౌన్సిలింగ్ మొదటి రోజు వివిధ కళాశాలల్లో మొత్తం 213 సీట్లు భర్తీ కాగా, ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మల్లారెడ్డి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించాలి: హెచ్‌ఎంఎస్ నాయకులు

**సింగరేణి గుర్తింపు సంఘం పూర్తిగా విఫలం**



**మందమర్రి టౌన్ ఆగస్టు 27 క్రైమ్ మిర్రర్:** సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తు పైరవీలకే పరిమితం అయ్యిందని ఎచ్ ఎం ఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సిద్ధం శెట్టి సాజన్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గత కొన్ని నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ లేక అనేక మంది కార్మిక వారసులు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎచ్ ఎం ఎస్ చీఫ్ కల్వ కుంట్ల కవిత మెడికల్ బోర్డు జాప్యం పై నిరహార దీక్ష చేపడుతామని హేచ్చరించడంతో ప్రభుత్వం దిగి వచ్చి మెడికల్ బోర్డు నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇటీవల జరిపిన మెడికల్ బోర్డులో కేవలం 20 శాతం కార్మికులను మాత్రమే అన్ఫిట్ చేసి అర్హులైన వారిని విస్మరించారని అన్నారు. దీనిపై గుర్తింపు సంఘం నోరుమెదపక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించా రు.తక్షణమే సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాల ని లేని పక్షంలో ఎచ్.ఎం.ఎస్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి,పార్వతి రాజిరెడ్డి,బ్రాంచ్ కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ నీరటి కార్తిక్,లింగాల కిరణ్,శ్రావణ్, పురుషోత్తం,పాల్గొన్నారు.



## రాఖీ పౌర్ణమి..అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక

'రక్ష' అనగా రక్షణ, 'బంధన్' అనగా కట్టడం. సోదరి తన సోదరుని క్షేమంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ చేతికి రాఖీ కడుతుంది.హామీ: సోదరుడు ఎల్లప్పుడూ తనకు అండగా ఉంటానని, రక్షణగా నిలుస్తానని సోదరీమణులకు మాటిస్తాడు. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, శ్రావణ మాసం పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. దీనిని కొన్ని ప్రాంతాలలో 'జంధ్యాల పౌర్ణమి' అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఈ రోజే జంధ్యం ధరించేవారు కొత్త జంధ్యాన్ని మారుస్తారు. హిందువులు జరుపుకునే పండుగల్లో రాఖీ ఒకటి. ఈ వేడుక సోదర, సోదరీమణులకు మధ్య ప్రేమకు గుర్తుగా పేరుగాంచింది. రాఖీ కట్టిన తన సోదరికి సోదరుడు తన జీవితాంతం అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుడి మణికట్టుపై రాఖీకట్టి స్వీటు తినిపించి, హారతినిస్తారు. తనకు రాఖీ కట్టిన సోదరికి ఏదైనా చిరుకానుక బహుమతిగా ఇచ్చి జీవితాంతం కాపాడతానని హామీ ఇచ్చినట్లుగా భావిస్తారు. శుక్రవారం అక్కాతమ్ముళ్లు ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోనున్నారు. ఈ రాఖీ పర్వదినంపై నాటి నుంచి నేటి వరకు అనేక పురాణాలు, కథలు ప్రచారంలో ఉన్నాయి. సోదరుడికి కట్టే రాఖీలు సోదరీమణులకు ఎంతో రక్షణ కవచంగా నిలుస్తాయని విశ్వాసం. మార్కెట్‌లో రుద్రాక్ష, స్టోన్, వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుందన్‌లు, మెరుపులు జరీతో పాటు స్పాంజితో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. పిల్లలను ఆకర్షించేందుకు కార్టున్ రాఖీలు కూడా వచ్చాయి.పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు ధరించేవారు. రానురాను అవి చిన్నగా మారిపోయాయి. మళ్లీ ఈ సంవత్సరం మార్కెట్‌లోకి పెద్దపెద్ద రాఖీలు దుకాణాల్లో దర్శనమిచ్చాయి. ఈనెల 28న సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టుకోవచ్చని వేద పండితులు చెబుతున్నారు.

# రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి చోరీ...!

**భక్తుల కానుకల హుండీని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు**

**బైక్‌పై వచ్చి గర్భగుడిలోకి చొరబడి భక్తుల కానుకలతో పరారీ...**

**సీసీ ఫుటేజీల ఆధారంగా దొంగల వేటలో ఆదిబట్ల పోలీసులు..!**

**రాత్రి వేళ పోలీసు గస్తీ పెంచాలని అమ్మవారి భక్తుల డిమాండ్...!**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** :రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం మండలం రావిర్యాలలోని ప్రసిద్ధ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ఆలయ గర్భగుడిలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లి పరారయ్యారు. ఘటన వివరాలు ఇలా... ప్రతిరోజూ వేలాది భక్తులు దర్శించుకునే సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో రాత్రి సమయంలో ఎవరూ లేని అవకాశాన్ని దుండగులు ఆసరాగా చేసుకున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు నేరుగా గర్భగుడిలోకి వెళ్లి అక్కడ ఉన్న హుండీని బలవంతంగా తీసుకెళ్లాడు. మరొకరు బయట కాపలాగా ఉండి, అంతా అయ్యాక ఇద్దరూ కలిసి బైక్‌పై పరారయ్యారు.ఆలయ సిబ్బంది ఉదయం పూజ కోసం గర్భగుడిని తెరిచేసరికి హుండీ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు సమాచారం అందుకున్న ఆదిబట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించి దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బైక్ నంబర్, వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.హుండీలో ఎంత మొత్తం ఉందనే దానిపై ఇంకా లెక్కలు తేలేదు. అయితే భక్తులు మొక్కులు, కానుకలు సమర్పిస్తుండటంతో గణనీయమైన మొత్తం ఉండొచ్చని ఆలయ కమిటీ సభ్యులు అంచనా వేస్తున్నారు.భక్తుల ఆందోళన ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి 24 గంటల భద్రత ఏర్పాటు చేయాలని, రాత్రి వేళ పోలీసు గస్తీ పెంచాలని కోరుతున్నారు.

# రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో
# అధునాతన వైద్య సేవలు

## జీఎం ఎన్.రాధాకృష్ణ పర్యవేక్షణలో వసతుల మెరుగుదల

## సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్య సేవల్లో పురోగతి

## డీవైసీఎంఓ డాక్టర్ ఎం.మధుకుమార్ బాధ్యతలతో పెరిగిన శస్త్రచికిత్సలు

## అత్యవసర కేసులకు సత్వర వైద్యం

**రామకృష్ణాపూర్, (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో అధునాతన సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పర్యవేక్షణలో, సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నారు. డీవైసీఎంఓగా డాక్టర్ ఎం.మధుకుమార్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవలు, ఆధునిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో ఆసుపత్రిలో వైద్య సేవల వినియోగం, శస్త్రచికిత్సల సంఖ్య గణనీయంగా పెరిగింది.




### పెరిగిన ఇన్‌పేషెంట్ సేవలు

ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ఇన్‌పేషెంట్ సేవలకు ఆదరణ పెరిగింది. గతంలో రోజుకు సుమారు 200 నుంచి 300 మంది వరకు ఉన్న ఇన్‌పేషెంట్ల సంఖ్య ప్రస్తుతం 400 నుంచి 500కు చేరినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వైద్య సేవలపై నమ్మకం పెరగడంతో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు స్థానికంగానే చికిత్స పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు.

### నెలకు 200--300 శస్త్రచికిత్సలు

గతంలో నెలకు సుమారు 50--60 శస్త్రచికిత్సలు జరిగేవి. ప్రస్తుతం నెలకు 200 నుంచి 300 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. సాధారణ ఆపరేషన్లతో పాటు క్లిష్టమైన కేసులకు కూడా ఆసుపత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

### అత్యవసర కేసులకు తక్షణ స్పందన

ఇటీవల కాలంలో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే కార్డియాక్ అరెస్ట్ కేసుల్లోనూ వైద్య బృందం తక్షణమే స్పందిస్తూ అవసరమైన అత్యవసర వైద్య సేవలను అందిస్తోంది. రోగి పరిస్థితిని వేగంగా అంచనా వేసి, సమయాన్ని వృథా చేయకుండా అత్యవసర వైద్య చర్యలు చేపడుతున్నారు. అత్యవసర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచడంతో పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో సకాలంలో చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

### ఆధునిక పరికరాల సమకూర్పు

శస్త్రచికిత్సలను మరింత సురక్షితంగా నిర్వహించేందుకు ఆపరేషన్ థియేటర్లలో ఆధునిక మానిటర్లు, కొత్త ఓటీ టేబుళ్లు, ఇన్ఫ్యూజన్ పంపులు, వీన్ ఫైండర్లు తదితర పరికరాలను సమకూర్చారు. చిన్నారులకు అవసరమైన వైద్య పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. గని ప్రమాదాల్లో గాయపడిన వారిని అత్యవసరంగా ఆసుపత్రికి తరలించేందుకు 'సంజీవని అంబులెన్స్' సేవలను అందుబాటులో ఉంచారు.

### రెండు కిలోల గడ్డ తొలగింపు

ఇటీవల కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళకు నిర్వహించిన పరీక్షల్లో కడుపులో దాదాపు రెండు కిలోల బరువున్న గడ్డ ఉన్నట్లు గుర్తించారు. వైద్య బృందం అవసరమైన పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స ద్వారా గడ్డను విజయవంతంగా తొలగించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

### మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి

ఆర్థోపెడిక్ విభాగంలో మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. గతంలో ఇలాంటి చికిత్సల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం స్థానికంగానే ఈ సేవలు అందడంతో రోగులకు ప్రయాణంతో పాటు ఆర్థిక భారం తగ్గుతోంది. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందుతోంది.

### రోగులకు నేరుగా పరీక్షల నివేదికలు

రోగులకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ల్యాబ్ పరీక్షల ఫలితాలను ప్రింట్ రూపంలో నేరుగా రోగులకు అందిస్తున్నారు. సీటీ స్కాన్ ఫిలింలను కూడా రోగులకే అందజేస్తున్నారు. సిబ్బంది విధుల్లో యూనిఫాం నిబంధనలను పాటిస్తూ రోగులకు జవాబుదారీతనంతో సేవలందిస్తున్నారు.

### వైద్య బృందం సమన్వయంతో..

డీవైసీఎంఓ డాక్టర్ ఎం.మధుకుమార్ పర్యవేక్షణలో ఆసుపత్రి వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ నరేష్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మధుకర్, డాక్టర్ రామ్ మైత్రి, ఆపరేషన్ థియేటర్ ఇన్‌చార్జి సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలోని నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది శస్త్రచికిత్సల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

### మరిన్ని అధునాతన సేవలకు ప్రణాళిక

రాబోయే రోజుల్లో మరిన్ని అధునాతన వైద్య సేవలను, సంక్లిష్ట శస్త్రచికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య బృందం పనిచేస్తోంది.

### సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య సేవలో పురోగతి



"సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేశాం. నేను డీవైసీఎంఓగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రోగుల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడంతో పాటు ఆపరేషన్ థియేటర్లలో అవసరమైన సదుపాయాలను పెంచాం. దీంతో శస్త్రచికిత్సల సంఖ్య గణనీయంగా పెరిగింది. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే కార్డియాక్ అరెస్ట్ కేసుల్లోనూ తక్షణమే స్పందించి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నాం. గతంలో హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి వంటి సంక్లిష్ట శస్త్రచికిత్సలను ప్రస్తుతం మన ఆసుపత్రిలోనే విజయవంతంగా నిర్వహిస్తున్నాం. కార్మికులకు రూపాయి ఖర్చు లేకుండా స్థానికంగానే పూర్తిస్థాయి ఆధునిక వైద్యం అందించడమే మా ధ్యేయం. రాబోయే రోజుల్లో మరిన్ని అధునాతన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తాం"

**డీవైసీఎంఓ డాక్టర్ ఎం.మధుకుమార్ , రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి**



# ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం జిల్లా ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ స్టేషన్ నిర్వహణ స్టేషన్‌లోని రికార్డులు పెండింగ్ కేసుల వివరాలు కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను సిబ్బంది పనితీరును పరిశీలించిన కమిషనర్ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్టర్ అధికారులు పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సిఐ మురళి పాల్గొన్నారు.

# సామాజిక ఐక్యతకు ప్రతీక రాఖీ పండుగ

## సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు






**ఆత్మకూరు(ఎం),ఆగస్ట్ 27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు . అమ్మాయిలు సోదర భావంతో అబ్బాయిలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ సామాజిక ఐక్యతకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు . విద్యార్థులకు , ఉపాధ్యాయులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు . ఈ రాఖీ పండుగ కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే కాదని సోదర సోదరి భావంతో కలిసి మెలిసి వున్న కుటుంబాలకు,బంధుమిత్రులకు,ఆత్మీయులకు ఎవరికైనా రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలుపవచ్చని అన్నారు . సోదర భావాన్ని పెంచే శక్తి కలిగి ఉన్న ఏకైక పెద్ద పండుగ రాఖీ పౌర్ణమి అని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ కొమరిశెట్టి ఐలయ్య , ఉపాధ్యాయులు విష్ణు , యాసిన్ , సుధాకర్ , లలిత , సంతోష , మహేశ్వరి , సంధ్య , మాధవి , రేణుక , లక్ష్మీ , లావణ్య , స్వాతి , రోజా , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# పోచమ్మ అమ్మవారి ఉరేగింపులో ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27: జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉరేగింపులో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఉరేగింపులో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. జిన్నారం ప్రాంత ప్రజలందరికీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆగస్టు 30న జిన్నారం గ్రామంలో నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, జగన్నాథ్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజీ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# 22ఏలో ఉన్న భూములను నిషేధిత జాబితా లోనుండి తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

## పార్టీ పైన బురదజల్లేందుకే ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## ప్రజల్లో ఆదరభిమానం పెంచేందుకే మొసలి కన్నీరు కారుస్తున్నాడు

## కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**బాలానగర్, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని ఈ నేపథ్యంలో ఆయన ఏం మాట్లాడుతున్నాడో ఆయనకైనా అర్థం అవుతుందో లేదో అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఉంటూ నన్ను చంపేయండి, లేకపోతే నేను ఉరి వేసుకుని చచ్చిపోతా అనడం ఎమ్మెల్యే స్థాయికి తగదని, కేవలం సహనం కోల్పోయిన మనుషులే ఇలా మాట్లాడతారని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలను అడ్డం పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. 22ఏలో ఉన్న భూములను నిషేధిత జాబితా లోనుండి యుద్ధప్రాతిపదికన తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు సాగుతున్న నేపథ్యంలో, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీపైన బురద జల్లేందుకే ఆరోపణలు చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ప్రజల్లో నేను ఉన్నాను అని చెప్పుకోవడానికే ఎమ్మెల్యే ఇలాంటి నాటకాలు ఆడుతున్నాడని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో కూడా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కుతా నా ప్రజలను ఏమీ అనకు అని చెప్పడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఏదోఒక సమావేశంలో నా ప్రజలూ..నా ప్రజలూ అంటున్న ఎమ్మెల్యే అదే ప్రజలమీద నీకు అంతగా ప్రేమ, విశ్వాసం ఉన్నట్లయితే అక్రమంగా సంపాదించిన వేల కోట్ల ఆస్తులను పేద ప్రజలకు పంచిపెట్టు అని సవాలు చేశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలు చూడటానికి మొసలికన్నీరు కారుస్తూ చేసే డ్రామాలను కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఇక నమ్మరు అని పెర్కొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పే మాయ మాటలు నమ్మి మూడు సార్లు మోసపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కాంగ్రెస్ పార్టీలో చేరమని కోరలేదు గాకా కనీసం ఆహ్వానించనూ లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కుతా..నన్ను చంపేయండి..లేకపోతే నేను ఉరి వేసుకుని చస్తానని చెప్పే మాయ మాటలను కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు నమ్మొద్దని పిలుపు నిచ్చారు.



# ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు

**పురపాలక సంఘం చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి.**



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఎస్ఐఆర్-2026కు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై గురువారం ఉదయం 10 గంటలకు వివిధ వార్డు కార్యాలయాలు, శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో వార్డు సభలు నిర్వహించారు. బుల్కాపూర్, సింగపూర్, రామంతాపూర్, ఫతేపూర్ వార్డు కార్యాలయాలతో పాటు శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సభల్లో బూత్ స్థాయి అధికారులు ప్రజలకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అవగాహన కల్పించారు. ముసాయిదా జాబితాలో ప్రతి ఓటరు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం నిర్ణీత దరఖాస్తుతో పాటు ప్రకటన పత్రం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించాలని అధికారులు తెలిపారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే అర్హులైన యువత కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే సవరణ కోసం నిర్ణీత దరఖాస్తుతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పించాలని సూచించారు. అనర్హులుగా గుర్తించిన వ్యక్తులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత దరఖాస్తు ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు వివరించారు.

**3 వేల మంది ఓటర్లకు నోటీసులు**

ముసాయిదా ఓటర్ల జాబితాలోని వివరాల వ్యత్యాసాలకు సంబంధించి శంకర్‌పల్లి పట్టణంలో సుమారు 3 వేల మంది ఓటర్లకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన ఆధార పత్రాలతో ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు శంకర్‌పల్లి పురపాలక సంఘం కమిషనర్, సహాయ ఓటరు నమోదు అధికారికి ప్రత్యక్షంగా హాజరై వివరాలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిల్ సభ్యులు, పురపాలక సంఘం కమిషనర్ యోగేష్, మేనేజర్ అంజన్ కుమార్, బూత్ స్థాయి అధికారులు, పురపాలక సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఏఈఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కవేటి నాగార్జున**

**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని వార్డు కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వార్డు సభ/గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలు, బీఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో తప్పకుండా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రతినిధులు వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పేర్కొంటూ ఏఈఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏఈఆర్ఓను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కవేటి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్ గౌతమి హాస్టల్‌లో అర్ధరాత్రి హల్‌చల్

**జూనియర్ విద్యార్థులపై దాడి, హాస్టల్ గది ధ్వంసం**



**కూకట్ పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** జేఎన్‌టీయూహెచ్ గౌతమి బాయ్స్ హాస్టల్‌లో గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సీనియర్ విద్యార్థులు హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. మంజీరా బాయ్స్ హాస్టల్‌కు చెందిన సీనియర్ విద్యార్థులు మద్యం సేవించి గౌతమి హాస్టల్‌లోని 3వ అంతస్తుకు వచ్చి, అక్కడి జూనియర్ విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బయటకు రావాలని బెదిరించినట్లు విద్యార్థులు ఆరోపించారు. జూనియర్లు భయంతో రూంలో గడియ పెట్టుకొని బయటకు రాకపోవడంతో హాస్టల్ గది తలుపులు, అద్దాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో, సీసీటీవీ ఆధారాలు అందుబాటులో ఉన్నాయని, ఘటన సమయంలో విధుల్లో ఉన్న హాస్టల్ సెక్యూరిటీ సిబ్బంది కూడా విషయాన్ని గమనించినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై గౌతమి హాస్టల్ విద్యార్థులు జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ ఘటనపై కమిటీ ఏర్పాటు చేసి, యూనివర్సిటీ ఆస్తులను ధ్వంసం చేసిన విద్యార్థులతో పాటు ర్యాగింగ్/వేధింపులకు పాల్పడుతున్న విద్యార్థులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను యూనివర్సిటీ యాజమాన్యం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ విద్యాలయ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వర్షిత్, కోటేష్, సాయిరాం, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## 22A భూముల బాధితులకు అండగా ఆగస్టు 29న భారీ నిరసన



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27: 22ఏ నిషేధిత భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల భూములను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆగస్టు 29న పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష నేత తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రభుత్వానికి చట్టబద్ధంగా ఫీజులు చెల్లించి కొనుగోలు చేసిన వేలాది ఎకరాల భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లను 22A జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 22A జాబితా కారణంగా ప్రజలు తమ ఆస్తులను విక్రయించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితులకు అండగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి 22ఏ బాధితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.

# కూకట్‌పల్లిలో కాంగ్రెస్‌కు భారీ ఊపు.. అల్లాపూర్‌లో భారీగా చేరికలు





**ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే ఆకర్షణ**

**బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు**

**క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి... బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సమక్షంలో ఘనంగా జరిగింది. పార్టీలో చేరిన వారికి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**కాంగ్రెస్‌పై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం**

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం**


కాంగ్రెస్ పార్టీని కూకట్‌పల్లి నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం కావాలని బండి రమేష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలికిన ఆయన.. కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకి బలంగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత మంది కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని, అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అల్లాపూర్ శివాజీనగర్‌లో జరిగిన భారీ చేరికలతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఈ చేరికలు మరింత దోహదపడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

**జాతీయ రహదారుల పక్కన మద్యం అమ్మకాలు నిషేధించాలి**

**హోటల్స్, దాబాల పక్కన బారీ వాహనాలను నిలిపితే చర్యలు తప్పవు**

**హుజూర్ నగర్ ఎస్ఐ చలికంటి నరేష్**



**క్రైమ్ మిర్రర్,హుజూర్‌నగర్ :** జాతీయ రహదారుల పక్కన మద్యం అమ్మకాలు నిషేధించాలని, హోటల్స్ దాబాల పక్కన బారీ వాహనాలను నిలిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ చలికంటి నరేష్ హెచ్చరించారు. హుజూర్‌నగర్ పట్టణంలోని నేషనల్ హైవే వెంట ఉన్న బెల్ట్ షాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాల యజమానులను గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. నేషనల్ హైవే వెంట ఉన్న ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద జరిగే ప్రతి కార్యకలాపం నిఘాలో ఉండేలా కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మరింత పెంచవచ్చని తెలిపారు. దుకాణ యజమానులు పోలీసులకు సహకరించి, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని సూచించారు. అదేవిధంగా నేషనల్ హైవేపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల ముందు వాహనాలను రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. హైవేపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. నేషనల్ హైవేపై ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. హైవేపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. నేషనల్ హైవే పరిధిలో అనుమతులు లేకుండా మద్యం విక్రయించే బెల్ట్ షాపుల నిర్వహణతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉందన్నారు. పోలీసులు నిర్వహించిన కౌన్సెలింగ్‌తో పాటు నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. నేషనల్ హైవే భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులతో పాటు వ్యాపారులు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని సూచించారు.

## క్రీడా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం గొప్పగా అభివృద్ధి చేస్తుంది

**మేర యువ భారత్ సభ్యుల కుమార్ యాదవ్**





**కూకట్ పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దానిలో భాగంగా గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో మై భారత్ ఆధ్వర్యంలో యువత, క్రీడాకారులు విక్షించడానికి ప్రధానమంత్రి మోడీ లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీడా సంస్కృతిని పునరుద్ధరించడానికి, అట్టడుగు స్థాయి నుండి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమం ఖేలో ఇండియా అన్నారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు ఆధునిక మైదానాలగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఆలాగే యువత తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కోసం కృషి చేసుకోవాలని క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో క్రీడా రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ ప్రోగ్రాంలో జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడాకారుడు సాయి చరణ్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలింటర్లు శ్రీధర్, రేవంత్, రాజు ఇతర క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 28-8-2026


# ప్రజల ఓటు హక్కును కాపాడాలి..

**22ఏలో చేర్చిన ఆస్తులను వెంటనే తొలగించాలి**

**ఎస్ఐఆర్‌పై ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి**

**ఓట్లు గల్లంతైన వారికి తిరిగి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలి**

**22ఏ భూముల అంశంలో ప్రజలకు అండగా నిలవాలి.. ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల ఓటు హక్కును పరిరక్షించడంతో పాటు ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. గురువారం కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై విస్తృతంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని, ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి సరైన దిశానిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వివిధ కారణాలతో ఓట్లు గల్లంతైన లేదా జాబితాలో పేర్లు కనిపించని వారికి తిరిగి ఓటు హక్కు కల్పించేలా సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు చేయించేందుకు పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. "ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలి" అని కృష్ణారావు పేర్కొన్నారు. 22ఏ భూముల అంశంపై ప్రజలకు అండగా నిలవాలి అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న 22ఏ భూముల సమస్యపై కూడా ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. తమ ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడంతో ఆందోళనకు గురవుతున్న ప్రజలకు పార్టీ నాయకులు ధైర్యం చెప్పాలని, వారికి అండగా నిలవాలని సూచించారు. బాధితులు సంబంధిత రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకునే విధంగా అవసరమైన సూచనలు, సహకారం అందించాలని కోరారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ఉద్దేశించిన నిబంధనల పరిధిలో ప్రైవేటు ఆస్తులు ఎలా చేరాయి? అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రభుత్వం కనీసం మానవతా దృక్పథంతో వారికి భరోసా కల్పించకపోవడం బాధాకరమని కృష్ణారావు విమర్శించారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి అపోహలు, ఆందోళనలను తొలగించేలా స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

**ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల్లో ఉండాలి**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులకు సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై నిరంతరం పోరాడాలని, బాధితులకు అండగా నిలవాలని అన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా సవరణ, 22ఏ భూముల సమస్య వంటి అంశాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 22ఏ నిబంధనల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అనవసరంగా చేర్చిన ఆస్తులను యథాస్థితికి తీసుకురావాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావుతో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో అర్ధరాత్రి డీజే హంగామాతో తీవ్ర ఇబ్బందులకు గురైన స్థానిక ప్రజలు

**అధిక శబ్దంతో డీజే నిర్వహించిన వారిపై పోలీసులు కేసు నమోదు**

**బాలానగర్ ఆగష్టు 27 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో అర్ధరాత్రి వేళ అధిక శబ్దంతో డీజే సంగీతం వినిపించడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిన ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 27న అర్ధరాత్రి 12.06 గంటల సమయంలో బలానగర్‌లోని వినాయకనగర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం సమీపంలో శబ్ద కాలుష్యం జరుగుతోందంటూ అత్యవసర పోలీసు సేవలకు సమాచారం అందింది. దీంతో గస్తీ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది బి. రాజు, నరేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు డీజే పరికరాలతో అధిక శబ్దంతో సంగీతాన్ని వినిపిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై విచారణ చేపట్టగా, కార్యక్రమాన్ని శివ నిర్వహించినట్లు, డీజే పరికరాలను దేవా ప్యాడ్ బ్యాండ్ వారు ఏర్పాటు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రజలకు అసౌకర్యం కలిగించేలా అర్ధరాత్రి వేళ అధిక శబ్దంతో డీజే నిర్వహించి న ఘటనపై బలనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శబ్ద కాలుష్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఇంట్లో మహిళ ఆత్మహత్య...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామం ఇజ్జత్ నగర్ లో ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు లిబి. సునీతా నాయక్ అలియాస్ సోనీ (32), గృహిణి.ఆమె భర్త ధర్మేంద్ర కుమార్ తో కలిసి సుమారు ఆరేళ్లుగా ఇజ్జత్ నగర్ లో నివసిస్తోంది. వీరి వివాహం పదేళ్ల క్రితం జరిగింది. సునీత భర్తకు రెండో భార్య కాగా, వారికి సంతానం లేదు.బుధవారం రాత్రి 9 గంటలకు ధర్మేంద్ర కుమార్ మాదాపూర్ లోని ఐటీ రహేజా పార్క్ లో సూపర్ వైజర్ గా నైట్ డ్యూటీకి వెళ్లాడు. గురువారం మధ్యాహ్నం 12:32 గంటలకు ఇంటి యజమాని రక్తాపు భారతి సునీత తలుపు తీయడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదని ధర్మేంద్రకు సమాచారం ఇచ్చింది.దీంతో వెంటనే ఇంటికి వచ్చిన ధర్మేంద్ర, ఇంటి యజమాని మరియు మరో ఇద్దరితో కలిసి తలుపు తెరిచి లోపలికి వెళ్లారు. బెడ్ రూమ్ లో సునీత చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని మృతి చెంది కనిపించింది. ఘటన సమయంలో ఇంట్లో మరెవరూ లేరని పోలీసులు తెలిపారు.మధ్యాహ్నం 12:50 గంటలకు డయల్-112కు సమాచారం అందడంతో మాదాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేషనల్ హైవేపై బెల్ట్ షాపులు నిషేధించాలి

**హైవేపై ట్రాఫిక్ నిలిపితే కఠిన చర్యలు**

**ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరి**

**గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ , గరిడేపల్లి:** నేషనల్ హైవేపై ఉన్న బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమంగా మద్యం విక్రయించే దుకాణాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు .గరిడేపల్లి మండల కేంద్రంలోని నేషనల్ హైవే వెంట ఉన్న బెల్ట్ షాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాల యజమానులను గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేషనల్ హైవే వెంట ఉన్న ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద జరిగే ప్రతి కార్యకలాపం నిఘాలో ఉండేలా కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మరింత పెంచవచ్చని తెలిపారు. దుకాణ యజమానులు పోలీసులకు సహకరించి, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని సూచించారు.అదేవిధంగా నేషనల్ హైవేపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల ముందు వాహనాలను రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. హైవేపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. నేషనల్ హైవేపై ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ ,హైవేపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలినేషనల్ హైవే పరిధిలో అనుమతులు లేకుండా మద్యం విక్రయించే బెల్ట్ షాపులను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. హైవే వెంట బెల్ట్ షాపుల నిర్వహణతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిర్వహించిన కౌన్సెలింగ్‌తో పాటు నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. నేషనల్ హైవే భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులతో పాటు వ్యాపారులు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని ఎస్సై సూచించారు.

# మానవత్వం చాటుకున్న చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి

**మానస విద్యామందిర్ మాజీ ఉపాధ్యాయుడు సంతోష్ మృతికి ఘన నివాళి**

**బాధిత కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం**

**సంతోష్ భార్యకు పాఠశాలలో ఉద్యోగం, కుమారుడికి ఉచిత విద్య**

**చైర్మన్ ఉదారతపై సర్వత్రా ప్రశంసల వర్షం**



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు27/క్రైమ్ మిర్రర్:** ఆపదలో ఉన్న తమ పాఠశాల ఉపాధ్యాయుడి కుటుంబానికి నేనున్నాను అంటూ మానస విద్యామందిర్ హైస్కూల్ ( బిఎంఆర్ఎస్ ) చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన పాఠశాల మాజీ మ్యాథ్స్ టీచర్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయంతో పాటు, ఆ కుటుంబానికి శాశ్వత భరోసానిచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల మానస విద్యామందిర్ హైస్కూల్‌లో నిరునేముల సంతోష్ గతంలో మ్యాథ్స్ టీచర్‌గా పనిచేశారు. ఆయన అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సంతోష్ మృతికి సంతాపంగా బుధవారం పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయనకు అశ్రు నివాళులు అర్పించారు.

**మల్లారెడ్డి పెద్ద మనసు.. సంతోష్ కుటుంబానికి కొండంత అండ:** సంతోష్ అకాల మరణంతో పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి తక్షణమే స్పందించారు. ఆ కుటుంబం రోడ్డున పడకూడదన్న సదుద్దేశంతో ఆయన ఆ కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం, ఆ కుటుంబానికి శాశ్వత ఆర్థిక భద్రత కల్పించేందుకు సంతోష్ భార్యకు తమ పాఠశాలలోనే ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. సంతోష్ కుమారుడి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, తమ పాఠశాలలోనే అతనికి పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న ఒక ఉపాధ్యాయుడి కుటుంబానికి ఇంతటి అండగా నిలిచిన పాఠశాల చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి గొప్ప మనసుపై స్థానికులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్స్పొండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సచిన్, పిఈటి శ్రీలత, నవనీత అనిఫ్, ఉపాధ్యా బృందం తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి: ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**కోదాడ ఆగస్టు 27 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల ఫ్లైఓవర్ బైపాస్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతనంగా ఏర్పాటు చేసిన దయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆసుపత్రిలో నూతన దయాలసిస్ కేంద్రంతో పాటు ఆధునిక ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. కోదాడ పరిసర ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.దయాలసిస్ సేవలు అందుబాటులోకి రావడంతో కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే నూతన ఆపరేషన్ థియేటర్ ద్వారా వివిధ రకాల శస్త్రచికిత్సలు మరింత మెరుగైన వైద్య సదుపాయాలతో నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.ఆసుపత్రి యాజమాన్యం ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రావూరి శివప్రసాద్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య మృతిపై భర్త ఫిర్యాదు..

**ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27:** పటాన్‌చెరు పరిధిలో ఓ మహిళ మృతి చెందగా, తన భార్య మృతికి ఓ వ్యక్తి కారణమంటూ భర్త పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పెయింటర్ బాబు అలియాస్ సూరజ్ షైనీకి 2012లో వివాహమైన కీర్తి షైనీకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త చెన్నైలో ఉంటుండగా, కీర్తికి ఆన్‌లైన్ గేమ్ ద్వారా కోల్‌కతాకు చెందిన ముంతాజ్-ఉల్-రెహమాన్ పరిచయమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమె హైదరాబాద్‌లో పిల్లలతో కలిసి ఉంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 26న కీర్తి మృతి చెందిన విషయం కుమారుడి ద్వారా భర్తకు తెలిసిందని పేర్కొన్నారు. తన భార్య ఫోన్‌లో రికార్డు చేసిన వీడియోలో ముంతాజ్-ఉల్-రెహమాన్ తన మృతికి కారణమంటూ ఆరోపణలు ఉన్నాయని భర్త పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు



**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను జర్మనీ దేశానికి చెందిన సాండ్రో కోట్, స్టెపానీ ఎంజిల్మెన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రామప్ప అర్కిటెక్చర్ అమెజింగ్ గా ఉందని, భారతదేశమన్న, హిందు సంస్కృతి అన్న తమకు ఇష్టమని, కరీంనగర్ లోని తమ స్నేహితుడి పెళ్లికి వచ్చామని, ఇక్కడికి వచ్చాక సంస్కృతి సాంప్రదాయలు, ఆతిథ్యం తమకెంతో నచ్చాయని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు





# చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు: ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్

**తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇంటికి వచ్చే ఆటోలలో వెయ్యాలని సూచన**

**పక్క కాలనీల ప్రజలే ఎక్కువగా రోడ్లమీద చెత్త వేస్తున్నట్లు గుర్తింపు**

**పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కాలనీ కమిటీ**



**కూకట్ పల్లి, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్) :** చెత్తను రోడ్లమీద ఎక్కడ పడితే అక్కడ వేయద్దు అని ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్ అన్నారు. గురువారం ఆస్బెస్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నరేష్ ఆధ్వర్యంలో కాలనీలో గత 16 రోజులుగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్న వారిని గుర్తించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ చెత్త వేసేందుకు తీసుకొచ్చిన ఒక కవర్‌తో పాటు మరో చెత్త కవర్‌ను అందించి, ఇకపై చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని సూచిస్తూ వారిని ఇంటికి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎక్కువగా పక్క కాలనీలకు చెందిన ప్రజలు ఇక్కడ చెత్త వేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు వచ్చే చెత్త బండిలోనే తడి, పొడి చెత్తను వేయాలని సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, రామాలయం అధ్యక్షుడు శివకేశ్వర్, నామినేటెడ్ ఉపాధ్యక్షుడు పొన్నాల నాగరాజు, క్రాంతి రాథోడ్, మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ జాదవ్, నాగేంద్ర, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్‌కు యాదాద్రి భువనగిరి వేదిక

**31న భువనగిరిలో ప్రత్యేక కార్యక్రమం..**

**పద్మశ్రీ మల్లేశంతో సినీ ప్రముఖుల సందడి**

**భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్-:** గ్రామీణ ఆలోచనలకు పారిశ్రామిక రూపం.. సృజనాత్మకతకు ప్రోత్సాహం.. యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఎం.ఎస్.ఎం.ఈ. ర్యాంప్ పథకం కింద "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 31న భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్‌కుమార్ వెల్లడించారు.

**పద్మశ్రీ మల్లేశం ప్రత్యేక ఆకర్షణ**

ఈ కార్యక్రమానికి పద్మశ్రీ చింతకింది మల్లేశం విశిష్ట ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి, తన ఆలోచన, పట్టుదల, సృజనాత్మకతతో గ్రామీణ పారిశ్రామిక స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మల్లేశం జీవన ప్రయాణం ఈ కార్యక్రమానికి ప్రధాన స్ఫూర్తిగా నిలవనుంది. మల్లేశం అసాధారణ జీవిత ప్రయాణం ఆధారంగా తెరకెక్కిన "మల్లేశం" చిత్రం ద్వారా ఆయన కథ దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనతో నేరుగా సంభాషించే అవకాశం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకురానుంది.

**ఒకే వేదికపై సినీ దిగ్గజాలు**

"ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" కార్యక్రమానికి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. ప్రముఖ దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి, నటుడు ప్రియదర్శి పులికొండ, ప్రముఖ ఛాయాగ్రాహకుడు పి.జి. విందా పాల్గొననున్నారు. సినిమా, కథనం, ఛాయాగ్రహణం, సృజనాత్మకతతో పాటు తమ అనుభవాలను పాల్గొనేవారితో పంచుకోనుండటంతో ఈ కార్యక్రమం యువ సృష్టికర్తలకు ప్రత్యేక వేదికగా మారనుంది.

**మల్లేశం--ప్రియదర్శి కలయిక హైలెట్**

ఈ కార్యక్రమంలోని ప్రధాన ఆకర్షణగా పద్మశ్రీ చింతకింది మల్లేశం, ఆయన జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించిన నటుడు ప్రియదర్శి పులికొండ కలయిక నిలవనుంది. నిజ జీవిత స్ఫూర్తి, సినీ ఆవిష్కరణ ఒకే వేదికపై కలవడం ప్రేక్షకులు, సినీ అభిమానులు, యువ సృష్టికర్తలకు ఆసక్తికరంగా మారనుంది.

**యువతకు స్ఫూర్తినిచ్చే వేదిక**

సినిమాటికా ఎక్స్‌పో, సినికా క్రియేటర్స్ కౌన్సిల్ డైరెక్టర్ పంజా శ్రావణ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సృష్టికర్తలు, విద్యార్థులు, ఫిల్మ్‌మేకర్లు, రచయితలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ అభిమానులు పాల్గొననున్నారు. యువతలో సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

**రిజిస్ట్రేషన్ కోసం:**

**రంజిత్‌కుమార్, ఈడీసీ మేనేజర్, యాదాద్రి భువనగిరి -- 9347880615**
**సతీష్, ఈడీసీ మేనేజర్, జనగామ -- 8008318323**

# హైదరాబాద్‌లో ఘనంగా జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్ ఆవిష్కరణ.




**హైదరాబాద్,క్రైమ్ మిర్రర్:-** ఆవిష్కరణలు, వ్యాపారారంభాలు, సాంకేతికత, ఉపాధి అవకాశాలు, కళలు, సంస్కృతి, భాగస్వామ్యాలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఒరిజిన్స్ ఇండియా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్ (జెనెసిస్ ఇన్నోవాషన్ ఫెస్టివల్ ) అధికారికంగా ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ లో ఆగస్టు 1న ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన తెలంగాణ లైఫ్ సైన్సెస్ అండ్ ఫార్మా సంస్థ సీఈఓ సర్వేష్ సింగ్, తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫహీమ్ ఈ ఫెస్టివల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వక్తలు, పరిశ్రమల నాయకులు, వ్యాపారవేత్తలు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు, సృజనకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఐఐఐటి హైదరాబాద్‌లో నిర్వహించిన ఒరిజిన్స్ --జెనెసిస్ ఐఐ కార్యక్రమంలో భాగంగా ఈ ఆవిష్కరణ జరిగింది. జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్ను ఒరిజిన్స్ ఇండియా ప్రధాన కార్యక్రమంగా అభివృద్ధి చేస్తోంది. ఈ సంస్థను ఆదిత్య వల్లాలా స్థాపించగా, అచ్యుత్ రెడ్డి, నిఖిలా రవిపతి సహ వ్యవస్థాపకులుగా కలిసి కార్యక్రమా న్ని ముందుకు , స్టార్టప్ వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలు, సృజనకారులు, పెట్టుబడి దారులు, పరిశ్రమల నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు, కళాకారులు, పరిశోధకులు, వివిధ సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఫెస్టివల్ ప్రధాన ఉద్దేశం. పరస్పర పరిచయాలు, సహకారాలు, ఆలోచనలు మరియు ప్రతిభ ప్రదర్శన, మార్గదర్శకత్వం, ఉపాధి అవకాశాల అన్వేషణ, పెట్టుబడులు, వ్యాపార భాగస్వా మ్యాలకు ఈ వేదిక అవకాశం కల్పించనుంది. ఫెస్టివల్‌లో భాగంగా స్టార్టప్‌లు, ఆవిష్కరణల ప్రదర్శన, రాష్ట్ర స్థాయి హ్యాకథాన్, పెట్టుబడిదారులతో సమావేశాలు, స్టార్టప్ ప్రదర్శనలు, ఉద్యోగ మరియు నియామక అవకాశాలు, శిక్షణా కార్యక్రమాలు, నిపుణుల తరగతులు, ప్రభుత్వ--పరిశ్రమల సమావేశాలు, సాంకేతిక ప్రదర్శనలు, ఉత్పత్తుల ఆవిష్కరణలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు, సంగీత మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని పలు విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు విస్తరించేందుకు బహుళ క్యాంపస్ పర్యటనలను కూడా నిర్వహించనున్నారు. తద్వారా విద్యార్థులు, యువ వ్యాపారారంభకులు నేరుగా వ్యాపారవేత్తలు, మార్గదర్శకులు, పెట్టుబడిదారులు, పరిశ్రమల నాయకులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలతో అనుసంధానమయ్యే అవకాశం పొందనున్నారు. హైదరాబాద్‌లోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు, వివిధ విద్యాసంస్థలను అనుసంధానించే బహుళ క్యాంపస్ వేదికగా జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్‌ను అభివృద్ధి చేయాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. సాంకేతికత, వ్యాపారారంభం, ఉపాధి, సృజనాత్మకత, కళలు, సంస్కృతి, సమాజాన్ని ఒకే అనుసంధానిత వేదికపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తదుపరి దశలో జెనెసిస్ ఎక్స్ గా మరింత విస్తృత స్థాయికి చేరనుంది. హైదరాబాద్‌లోని అతిపెద్ద ఆవిష్కరణ ఉత్సవాల్లో ఒకటిగా దీనిని తీర్చిదిద్దే లక్ష్యంతో 10,000 మందికి పైగా పాల్గొనేవారు, 100కు పైగా స్టార్టప్‌లు, 50కు పైగా ప్రభుత్వ, పరిశ్రమల ప్రతినిధులు, 30కు పైగా పర్యావరణ భాగస్వాములు, ఏడు కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని ఒరిజిన్స్ ఇండియా లక్ష్యంగా పెట్టుకుంది. ఆలోచనలు అవకాశాలను కలుసుకునేలా, ప్రతిభ పరిశ్రమలను చేరుకునేలా, స్టార్టప్‌లు పెట్టుబడిదారులతో అనుసంధానమయ్యేలా, ఆవిష్కరణలు కళలు మరియు సంస్కృతితో మమేకమయ్యేలా సమగ్ర వేదికను నిర్మించడమే జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఐఐఐటి హైదరాబాద్‌లో జరిగిన అధికారిక ఆవిష్కరణతో జెనెసిస్ ఇన్నోవేషన్ ఫెస్టివల్ తదుపరి దశలోకి అడుగుపెట్టింది. ఇది కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, భవిష్యత్తులో సహకారం, జ్ఞాన మార్పిడి, వ్యాపారారంభం, సాంకేతిక అభివృద్ధి, ఆవిష్కరణలకు నిరంతరం వేదికగా నిలిచే విస్తృత పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చెందనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



# పిఆర్సి అమలు, 6 డిఎల విడుదల కోరుతూ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉద్యోగుల మహాధర్నా

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** టి జి ఈజె ఎసి పిలుపు మేరకు సిద్దిపేట జిల్లాలో ములుగు కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్కెఎల్‌టిజిహెచ్‌యు) పరిపాలన కార్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు గురువారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం ర్యాలీగా మెయిన్ గేట్ వరకు వెళ్లి మహాధర్నా నిర్వహించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ముఖ్యంగా పిఆర్సిని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యూనివర్సిటీ ఉద్యోగులకు కూడా హెల్త్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయం పరిధిలోని 10 రీసెర్చ్ స్టేషన్లు, 6 కళాశాలల్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించి మహాధర్నాలో పాల్గొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య, జనరల్ సెక్రటరీ చెంచు రామయ్యతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం!

**అమ్మాయిలపై దాడులను అరికట్టాలి**

**కఠినమైన మహిళా రక్షణ చట్టాలు అమలు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ నాయకత్వం**








**చౌటుప్పల్,క్రైమ్ మిర్రర్:-** ఆడపిల్లలకు సమాజంలో సంపూర్ణ రక్షణ కల్పించడంతో పాటు, వారు స్వేచ్ఛగా చదువుకొని తమ జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో,ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినులతో కలిసి చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాయిలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని కోరారు. అమ్మాయిలకు ఒక అన్నగా అండగా నిలిచి, వారి భద్రతకు భరోసా కల్పించాలని సీఐ ని కోరారు. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారిలో చట్టం పట్ల భయం కలిగే విధంగా కఠినమైన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ జరుగుతున్న బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు చేయకుండా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాల్యవివాహాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడపిల్ల అంటే ఇంటికే పరిమితం కావడం కాదు.. ఆకాశమే హద్దుగా చదువుకొని, తన కాళ్లపై తాను నిలబడి, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు ఆమెకు ఉంది" అని విద్యార్థినీలు పేర్కొన్నారు. ఆడపిల్ల పుట్టడాన్ని భారంగా భావించే ఆలోచనలను సమాజం నుంచి తొలగించి, ప్రతి బాలికకు విద్య, స్వేచ్ఛ, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినీలు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ ,తిగుళ్ళ శ్రీనివాస్ మండల నాయకులు సుర్వి అరవింద్, పోలేపల్లి మల్లేష్ విద్యార్థినిలు చంద్రిక, శ్రీవల్లి,పావని ,శిరీష, దీప,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# గుట్కా అక్రమ రవాణాకు చెక్ - డ్రైవర్ అరెస్ట్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిషేధిత గుట్కాను భారీగా తరలిస్తున్న ఓ వ్యక్తిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ. 7.5 లక్షల విలువైన గుట్కాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, తరలింపునకు ఉపయోగించిన ఐషర్ డీసీఎం వాహనం, సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆగస్టు 26న రాత్రి జిఎంఆర్ పార్కింగ్ ప్రాంతంలో నిషేధిత గుట్కా లోడ్‌తో డీసీఎం వాహనం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు అక్కడికి చేరుకుని ఎంహెచ్10డి టి4563 నంబర్ గల ఐషర్ డీసీఎం వాహనాన్ని తనిఖీ చేశారు. తనిఖీల్లో వాహనంలో 50 గుట్కా బస్తాలు గుర్తించారు. ఒక్కో బస్తా 50 కిలోల చొప్పున ఉండగా, మొత్తం 2,500 కిలోల గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 7.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా ఎరాండోలి ప్రాంతానికి చెందిన డ్రైవర్ అన్వర్ మన్సూర్ సయ్యద్ (40)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుట్కా నిల్వలతో పాటు డీసీఎం వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, చంద్రాయణగుట్ట ఏసీపీ ఏ. సుధాకర్ పర్యవేక్షణలో మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ . శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసు సిబ్బంది ఈ దాడిని నిర్వహించారు.

# అకాడమీ అభివద్ధిలో మరో ముందడుగు

## గోల్ఫ్ కార్ట్, ఆధునీకరించిన ఫోటోగ్రాఫీ స్టూడియో, కాఫీ అండ్ ప్రింట్ లాంజ్ ప్రారంభించిన డైరెక్టర్ అభిలాష బిస్త్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీని జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఎగ్జిక్యూటివ్ ట్రైనింగ్ సంస్థగా మరింత అభివద్ధి చేయడంలో భాగంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పలు నూతన సదుపాయాలను ప్రారంభించారు. ఒకే రోజు గోల్ఫ్ కార్ట్ ఎలక్ట్రిక్ వాహనం, ఆధునీకరించిన ఫోటోగ్రాఫీ స్టూడియో, కాఫీ అండ్ ప్రింట్ లాజ్‌లను ప్రారంభించారు

**14 సీట్ల ఎలక్ట్రిక్ గోల్ఫ్ కార్ట్ ప్రారంభం...**

అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయికి చెందిన పలువురు విఐపిలు, వివిఐపిలు అకాడమీని సందర్శిస్తున్న నేపథ్యంలో వారికి అకాడమీ ప్రాంగణాన్ని సౌకర్యవంతంగా సందర్శించేలా పర్యావరణహితమైన 14 సీట్ల ఎలక్ట్రిక్ గోల్ఫ్ కార్ట్ వాహనాన్ని అకాడమీ కొనుగోలు చేశారు. డైరెక్టర్ అభిలాష బిస్త్ గోల్ఫ్ కోర్ట్‌ను ప్రారంభించడంతో పాటు స్వయంగా వాహనాన్ని నడిపారు. అనతరం అధికారులు, సిబ్బందిని వాహనంలో ఎక్కించుకోని ఏకశిల భవనం నుంచి రాణి రుద్రమదేవి ఆడిటోరియం వరకు గోల్ఫ్ కార్ట్‌ను నడిపారు. ఈ వాహనాన్ని మోటర్ ట్రాన్స్‌ఫోర్ట్ వింగ్‌కు అందజే శారు.

**ఆధునీకరించిన ఫోటోగ్రాఫీ స్టూడియో ప్రారంభం...**

అకాడమీ ఫోటోగ్రాఫీ విభాగాన్ని ఆధునీకరించి నూతన కెమెరాలు ఆరు, మార్క్ మూడు, డిజిఐ ఏఐఆర్ మూడు డ్రోన్ తదితర ఆధునిక పరికరాలను సమకూర్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిఆలాష



బిస్త్ నూతనంగా ఆధునీకరించిన ఫోటోగ్రాఫి స్టూడియోను ప్రారంభించారు. స్టూడియోలోని ఆధునిక కెమెరాలు, డ్రోన్ పనితీరును ఆమె పరిశీలించారు. నూతన కెమెరాతో స్వయంగా డీఎస్పీల ఫోటోలు తీసి అనంతరం డ్రోన్‌ను కూడా ఆపరేట్ చేశారు. ఆధునిక పరికరాలను ఫోటోగ్రాఫీ విభాగానికి అందజేశారు.

**కాపీ అండ్ ప్రింట్ లాజ్ ప్రారంభం...**

అకాడమీ పరిపాలనా అవసరాలు అనుగుణంగా కాపీ అండ్ ప్రింట్ లాంజ్‌ను కూడా ఆధునీకరించారు. ఇందులో భాగంగా నూతన హైస్పీడ్ కోనికా మినోల్టా 65 జిరాక్స్, ప్రింటింగ్ మెషీన్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీంతో అకాడమీలో శిక్షణ, పరిపాలనా కార్యక్రమాలకు సంబంధించిన ప్రింటింగ్, కాపీయింగ్ పనులు మరింత వేగంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఏర్పడింది.

**రెండు వారాల్లో మూడు అభివద్ధి కార్యక్రమాలు...**



అకాడమీ పరిపాలనా, శిక్షణా అవసరాలను దష్టిలో ఉంచుకోని డైరెక్టర్ అభిలాష బిస్త్ ప్రత్యేక చోరవ తీసుకోని కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఈ మూడు అభివద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రారంభించడం విశేషం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణహిత సదుపాయాలు, మెరుగైన పరిపాలనా సేవల ద్వారా అకాడమీని మరింత అభివద్ధి చేయడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ డైరెక్టర్లు చేతన, మురళీధర్, వెంకటేశ్వర్లు, కెఆర్‌కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, భాస్కర్, రామారావు, తోట శ్రీనివాస్, కష్ణ, యూనట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, వివిధ విభాగాల రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అవుట్‌డోర్, ఇండోర్ ఫ్యాకల్టీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**9 మందిని అరెస్టు చేసి నగదు, బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు**


**వివరాలు వెల్లడించిన ఎస్సై సీతా పాండు**

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:-** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పేకాట స్థావరం పై దాడి చేసి తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలోని కంకణాలగూడెం రెవెన్యూ పరిధిలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని ఎస్ఐ పాండు గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు వినియోగిస్తున్న రూ.11 వేల 400 రూపాయలు, నాలుగు సెట్ల కార్డ్స్,8 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీతా పాండు మాట్లాడుతూ పేకాట, డ్రగ్స్ ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, యువకులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై సీతా పాండు సూచించారు.

## రక్షాబంధన్ సందర్భంగా రామకృష్ణారెడ్డికి రాఖీలు కట్టిన లోటస్ స్కూల్ విద్యార్థినులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని మణికొండ లోని లోటస్ స్కూల్ విద్యార్థినులు మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిని కలిసి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, పరస్పరం ప్రేమ, ఆప్యాయత, రక్షణను పంచుకోవాలనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని అన్నారు. ప్రతి ఆడబిడ్డకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనం అందరం ఈ దేశానికి రక్ష అనే సందేశంతో ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లోటస్ స్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 3న మునుగోడులో స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థుల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 3 న నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు..క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు 3న ఉదయం 9 గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. కబడ్డీ,వాలీబాల్, ఖో ఖో మరియు అథ్లెటిక్స్ నిర్వహించబడును అని,అండర్ 14 (జనవరి 2013) మరియు అండర్ 17 (2010 జనవరి) ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్,బోనఫైడ్ సర్టిఫికెట్,పాస్ ఫోటోలు 2, లు ఐడి కార్డు తీసుకురావాలనీ తెలిపారు.ఈ అవకాశాన్ని మండల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని ,సూచించారు.

## గ్రామ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రసన్నకుమార్

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనేమిల గ్రామ సమస్యల పై మార్గదర్శి యువజన సంఘం అధ్యక్షుడు ఈగ.ప్రసన్న కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ ను కలిశారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజీ , సిసి రోడ్లు, లైబ్రరీ, రైతుల తదితర సమస్యలను పరిష్కారించాలని కలెక్టర్ ను కోరారు. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులతో మాట్లాడి కావలసిన నిధులను కేటాయించాలని ఆదేశించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కు ఈగ.ప్రసన్నకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నెలలో గ్రామ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఓఎస్డీ ని కలిశారు. గ్రామ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ప్రసన్నకుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

## బాబుల్ రెడ్డి నగర్ లో సర్ ఫేజ్--2 అవగాహన సదస్సు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఫేజ్--2పై అవగాహన సదస్సు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో నిర్వహించారు. పార్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ వర్క్‌షాప్ విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు జారీ చేసే నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు, సూచించిన పత్రాలను వీలైనంత త్వరగా సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేని వారిని గుర్తించి కొత్తగా ఓటరుగా నమోదు చేయించాలని, అనుమానాస్పద ఓటర్ల విషయంలో నిబంధనల ప్రకారం ఫారం--7 ద్వారా అభ్యంతరాలు నమోదు చేయాలని వెంకటేష్ సూచించారు. బిఎల్ఎ--2లు, బిఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద ఓటర్లను గుర్తించడంతో పాటు జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ రాఘవరెడ్డి, విజయేందర్, వీడం రమేష్, ప్రకాష్, నాగమణి, మాధవి, అనిత, కనకవ్వ, సుజాత, హేమలత, భానుప్రియ, సంధ్య, గీత తదితరులతో పాటు బీఆర్ఎస్ బిఎల్ఎలు ఉప్పల్ శ్రీనివాస్, అశోక్ కుమార్, కిష్టప్ప, రామకృష్ణ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ హిల్స్‌లో ఎస్ఐఆర్ అవగాహన సదస్సు....

**ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలి.....**

**మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్....**




**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** ప్రతినిధి ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ వార్డ్ ఆఫీస్ వద్ద సీ ఎం సీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు, వార్డ్ సభలి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఎల్ ఏ లు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ హాజరై ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మరియు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..సార్ ప్రక్రియలో ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా ఉందో లేదో నిర్ధారించుకోవాలి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అవగాహనతో వ్యవహరించాలిఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యత అని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, బీ ఎల్ ఏ లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రణాళికపై అధ్యయనం..

## హెచ్‌ఎమ్‌డిఎను సందర్శించిన సిఎమ్‌డిఎ ప్రతినిధుల బృందం

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్):** పట్టణ ప్రణాళిక, అభివృద్ధి రంగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎమ్‌డిఎ) అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాలు, ఉత్తమ విధానాలను అధ్యయనం చేసేందుకు చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( సిఎమ్‌డిఎ) ప్రతినిధుల బృందం గురువారం హెచ్‌ఎమ్‌డిఎ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ బృందంలో తమిళనాడు ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎన్. వెంకటేష్, సిఎమ్‌డిఎ సీనియర్ ప్లానర్ ఆర్.కె. వేదవతి, అసిస్టెంట్ ప్లానర్ సెంథిల్ కుమారన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎమ్‌డిఎ అధికారులతో పట్టణ అభివృద్ధి, ప్రణాళికా విధానాలు, భవన నిర్మాణ నిబంధనలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా తెలంగాణలో అమలవుతున్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ), డెన్సిటీ నియంత్రణ విధానాలు, భవన నిర్మాణ నిబంధనలపై ప్రతినిధులు వివరాలు తెలుసుకున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) జారీ, వినియోగం, ఇటీవల ప్రభుత్వం చేసిన



సవరణలపై కూడా చర్చ జరిగింది. అలాగే పట్టణ ప్రణాళిక, భవన అనుమతుల ప్రక్రియలో డిజిటలైజేషన్‌కు సంబంధించిన అంశాలను సిఎమ్‌డిఎ బృందం పరిశీలించింది. ముఖ్యంగా బిల్డ్ నౌ పోర్టల్, డ్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్, రీకన్సిలియేషన్ ప్రక్రియల పనితీరును అధికారులు వివరించారు. సెట్‌బ్యాక్ రాయితీలు, టిడిఆర్ వినియోగానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనలో ఆన్‌లైన్ డ్రాయింగ్ స్క్రూటినీ నివేదికల తయారీ విధానాన్ని కూడా వివరించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎమ్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీనివత్స కోట, సీనియర్ ప్లానింగ్ అధికారులు, బిల్డ్ నౌ, డిటిసిపి బృందాల ప్రతినిధులు పాల్గొన్నారు. హెచ్‌ఎమ్‌డిఎ తరఫున డైరెక్టర్లు ఆఫ్ ప్లానింగ్ కె.



విద్యాధర్, రాజేంద్ర ప్రసాద్ నాయక్, కె. వికాస్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు,డిటిసిపి, ఎన్ఐఎస్‌జి, బిల్డ్ నౌ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎమ్‌డిఎ ప్లానింగ్ అధికారులు, బిల్డ్ నౌ, డిటిసిపి ప్రతినిధులు ఆయా వ్యవస్థలు, విధానాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు.సిఎమ్‌డిఎ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు, సందేహాలకు అధికారులు స్పష్టతనిచ్చారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా హెచ్‌ఎమ్‌డిఎ, సిఎమ్‌డిఎల మధ్య పట్టణ ప్రణాళిక, సాంకేతికత, నియంత్రణ విధానాలకు సంబంధించిన జ్ఞానం, అనుభవాల పరస్పర మార్పిడికి అవకాశం లభించింది. సమర్థవంతమైన, పారదర్శకమైన పట్టణ అభివృద్ధికి హెచ్‌ఎమ్‌డిఎ అమలు చేస్తున్న ఆధునిక ప్రణాళికా, సాంకేతిక విధానాలపై సిఎమ్‌డిఎ బృందానికి విలువైన అవగాహన లభించింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు





# లక్ష్మీగూడలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీగూడ వార్డు కార్యాలయంలో అధికారులు, బీఎల్‌ఓలు, గ్రామ పెద్దలు పాల్గొని ఓటరు జాబితా సవరణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో తమ పేర్లు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత బీఎల్‌ఓలను సంప్రదించి సవరణలు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ గిరిజ, శ్రీవాణితో పాటు బండారి యాదగిరి నేత, తిరుపతిగౌడ్, శరణమ్మ ముదిరాజ్, అడికే లావణ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు స్థానికులతో కలిసి ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

# కోకాపేట్‌లో సర్ పై వార్డు సభ

### ఏర్పాట్లను పరిశీలించిన అదనపు సీఈఓ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా కోకాపేట్ కమ్యూనిటీ హాల్‌లో వార్డు సభ నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ వారీగా మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణతో పాటు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. నార్సింగి సర్కిల్--45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని నార్సింగిలో పోచమ్మ కమ్యూనిటీ హాల్, మణికొండ లోని జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల ఆవరణ, పుప్పలగూడ జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల ఆవరణ, నెక్నాంపూర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో కూడా వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణను పరిశీలించారు. వార్డు సభల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు పాల్గొని సర్ ప్రక్రియకు సంబంధించిన క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించారు.

# సర్ పై నెక్నంపూర్‌లో వార్డు సభ.. కీలక ప్రశ్నలకు స్పష్టీకరణ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై నెక్నంపూర్‌లో వార్డు సభ నిర్వహించారు. పార్ట్ నంబర్లు 50 నుంచి 57 వరకు బిఎల్‌ఓలు నిర్వహించిన ఈ సమావేశానికి ది సిటిజన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు సర్ ప్రక్రియకు సంబంధించి పలు ప్రశ్నలు లేవనెత్తగా, బిఎల్‌ఓ సూపర్‌వైజర్ వివరణలు ఇచ్చారు. నోటీసుల ఇంటింటి పంపిణీపై ప్రశ్నించగా, పలువురు ఓటర్ల వివరాల్లో ఇంటి నంబర్, ఫ్లాట్ నంబర్, భవనం పేరు వంటి పూర్తి సమాచారం లేకపోవడంతో కొంతమంది ఓటర్లను గుర్తించడం కష్టంగా మారుతోందని సూపర్‌వైజర్ తెలిపారు. విదేశాల్లో ఉన్న ఓటర్లకు అథరైజేషన్ లెటర్‌తో పాటు వారు విదేశాల్లో ఉన్నట్లు రుజువు చేసే పత్రం అవసరమని, వారి తరఫున అధీకృత వ్యక్తి విచారణకు హాజరుకావచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో పత్రాలు అప్‌లోడ్ చేసినప్పటికీ విచారణ సమయంలో ఓటరు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కొత్త ఫారం--6, ఫారం--7, ఫారం--8లను త్వరలో పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. నెక్నంపూర్‌లోని ప్రధాన ప్రాంతాల్లో ఓటరు అవగాహన వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన పత్రాల వివరాలతో పోస్టర్లు ఏర్పాటు చేయాలన్న ది సిటిజన్స్ కౌన్సిల్ విజ్ఞప్తిని ఏఈఆర్‌ఓల దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని సూపర్‌వైజర్ పేర్కొన్నారు. సర్ ప్రక్రియపై ఓటర్లకు స్పష్టమైన సమాచారం, సులభమైన సహాయం, సకాలంలో మార్గదర్శకత్వం అందేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ కోరింది.



### మీర్ ఆలమ్ చెరువు పై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి పనులను

# పరిశీలించిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి

### మీర్ ఆలమ్ చెరువు మధ్యలో ఉన్న ఐ ల్యాండ్ లను అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు

### చెరువు లో మురుగు నీరు కలవకుండ చర్యలు తీసుకోవాలి

### చింతల్ మెట్ నుంచి కిషన్ బాగ్ వరకు రోడ్డు ను విస్తరించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** చింతల్ మెట్ మీర్ ఆలమ్ పార్కు నుంచి మీర్ ఆలమ్ చెరువు మీదుగా శాస్త్రిపురం చౌరస్తా వరకు రూ.430 కోట్లతో నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పనులను గురువారం ఉదయం 8:30 గంటలకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ఐకానిక్ బ్రిడ్జి పనులను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎం ఆర్ ఎఫ్ డీ సీ ఎల్) ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. ముఖ్యమంత్రి తో పాటు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఎం ఆర్ ఎఫ్ డీ సీ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ వి నరసింహ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఎం ఆర్ ఎఫ్ డీ సీ ఎల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి లు ఉన్నారు. మీర్ ఆలమ్ చెరువు మధ్యలో నుంచి 58 పిల్లర్ లతో ఐకానిక్ బ్రిడ్జి ని నిర్మిస్తుండగా ఇప్పటికే 33 పిల్లర్ లకు ఫౌండేషన్ పనులు ప్రారంభమయ్యాయి. నాలుగు నెలలుగా ఐకానిక్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. ఒక గంట పదిహేను నిమిషాల పాటు మీర్ ఆలమ్ చెరువు వద్ద ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం గురించి అధికారులు వివరించారు. బ్రిడ్జి నిర్మాణం గురించి ఎం ఆర్ ఎఫ్ డీ సీ ఎల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం




గురించి అధికారులు ఇ వి నరసింహ రెడ్డి, గౌతమి లు ముఖ్యమంత్రి కి కూలంకుషంగా వివరించారు.

**మురుగు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

మీర్ ఆలమ్ చెరువు మీదుగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న నేపథ్యం లో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. చెరువు లోకి మురుగు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, గుర్రపు డెక్క పెరగ కుండ చూడటం తో పాటు ఎప్పటి కప్పుడు తొలగించాలన్నారు. మూసి లో ఉన్న ఐ ల్యాండ్ లను అభివృద్ధి చేసి గార్డెనింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అక్కడ థీమ్ పార్కులను అభివృద్ధి చేయాలన్నారు.

**చింతల్ మెట్ నుంచి కిషన్ బాగ్ రోడ్డు ను విస్తరించాలి..**

చింతల్ మెట్ నుంచి కిషన్ బాగ్ వరకు ఉన్న



రహదారి ని విస్తరించాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఉన్న సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్యమంత్రి ఆదేశించారు. శంషాబాద్ లో గల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కు సమీపంలో ఉన్న మీర్ ఆలమ్ చెరువు ను పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తే ఇక్కడికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అనుకున్న గడువు లోగా మీర్ ఆలమ్ చెరువు పై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫైర్ డిపార్ట్ మెంట్ కు చెందిన భారీ క్రేన్ పై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మీర్ ఆలమ్ చెరువు ను, చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంట ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్య రాజ్ తదితరులు ఉన్నారు.

# మణికొండ--నెక్నాంపూర్ డివిజన్‌లో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణపై వార్డు సభ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మణికొండ--నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభించింది. వార్డు సభలో నార్సింగి సర్కిల్ మేనేజర్ శ్రీధర్, బీఎల్‌ఓలు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులు ప్రజలకు వివరించారు. సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత బీఎల్‌ఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వచ్చే నెల వరకు బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని అధికారులు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అవసరమైన సవరణలు చేపట్టేలా ప్రతి వార్డులో ప్రత్యేకంగా వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# లోటస్ స్కూల్ చిన్నారులతో రక్షాబంధన్ వేడుకలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** లోటస్ స్కూల్ చిన్నారులతో కలిసి రక్షాబంధన్ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ మెరుగు తెలిపారు. చిన్నారుల అమాయకత్వం, ఆప్యాయత, చిరునవ్వులు తన రోజును ప్రత్యేకంగా మార్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ తమ మూలాలను, సంస్కృతిని, విలువలను ఎప్పటికీ మరవకూడదని సూచించారు. జ్ఞానం, మంచి సంస్కారం, ధైర్యం, క్రమశిక్షణతో ఎదిగే ప్రతి చిన్నారి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి బలమైన పునాది అవుతారని అన్నారు. చిన్నారుల జీవితాల్లో జ్ఞానం, మంచి సంస్కారం, ధైర్యం, విజయాలు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని జితేందర్ మెరుగు ఆకాంక్షించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, మంచి విలువలను పెంపొందించడం ద్వారా భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న లోటస్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆయన అభినందించారు. రక్షాబంధన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నెక్నాంపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ప్రభావతికి జితేందర్ మెరుగు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులతో రక్షాబంధన్ వేడుకలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని మణికొండ 127వ డివిజన్ హుడా కాలనీలోని లోటస్ స్కూల్ విద్యార్థులు కిరణ్ కుమార్‌ను కలిసి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే గురువుల పర్యవేక్షణలో మంచి నైపుణ్యాలను పెంపొందించుకొని, విద్యలో రాణిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లోటస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి పాల్గొన్నారు.



# నోటీసేమో రాకపోయే.. విచారణకేమో వేళాయే!

### సర్ పై బిఆర్ఎస్ నేతల ఆందోళన

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా విచారణలు ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ముందుగా భౌతికంగా నోటీసులు జారీ చేయకపోవడం, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం--6, అభ్యంతరాలు, సవరణల కోసం ఫారం--7, ఫారం--8లను అందుబాటులోకి తీసుకురాకపోవడంపై బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. ఆగస్టు 17 నుంచే ఫారం--6, 7, 8లను భౌతికంగా అందజేయాల్సి ఉన్నప్పటికీ 10 రోజులు గడిచినా ప్రజలకు అందుబాటులోకి రాలేదని వారు ఆరోపించారు. నోటీసులు అందకముందే విచారణలు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విచారణలో వయస్సు వ్యత్యాసాలు, ప్రస్తుత ఓటరు జాబితా--గత జాబితాలో కుటుంబ సభ్యుల వివరాల్లో తేడాలు, బంధుత్వ వివరాల మ్యాపింగ్‌లో మార్పులు వంటి అంశాలపై పలు అభ్యంతరాలు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రం, విద్యా లేదా మెట్రిక్యులేషన్ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని ఒత్తిడి చేస్తున్నారని, లేకపోతే ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అవసరమైన పత్రాలు, ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించకుండా విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, సింగదాసరి గణేష్, శ్రీ బాబు తదితరులు విమర్శించారు. ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు వెల్లడించే నిబంధనలు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సమాచారం మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాలని కోరారు. ఇదిలా ఉండగా, గురువారం పుప్పలగూడ హరిజన బస్తీ, సంతోష్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సహాయ శిబిరం నిర్వహించారు. శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

# బాబుల్ రెడ్డి నగర్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ, వివరాల పరిశీలనకు సంబంధించిన కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన సవరణలు మరియు నమోదుకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, ఏఎంసీ రాఘవ రెడ్డి, విజయేందర్, విడెం రమేష్‌తో పాటు బిఎల్‌ఓలు నాగమణి, మాధవి, అనిత, కనకవ్వ, సుజాత, భానుప్రియ, గీత, బిఎల్‌ఎ కిషోర్, శ్రీకాంత్ రెడ్డి, ఏ. నాగరాజ్, ఎస్. హనుమంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.